


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



నూతన సంవత్సర శుభాకాంక్షలు

2025

పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 120 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 9 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## బీఆర్ఎస్‌కు కొత్త అధ్యక్షుడు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేటీఆర్ పైన ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ వేగంగా ముందుకెళ్తోంది. ఇద్దరు అధికారులను ఈ రోజు ఏసీబీ విచారిస్తోంది. రేపు కేటీఆర్ విచారణకు హాజరు కానున్నారు. మొన్న కవిత.. ఇప్పుడు కేటీఆర్ కేసులతో చిక్కులు ఎదుర్కొంటున్నారు. వీటిని గమనిస్తున్నా.. కేసీఆర్ స్పందించటం లేదు. ఈ సమయంలో బీఆర్ఎస్ కు కొత్త అధ్యక్షుడి నియామకం పైన చర్చ మొదలైంది.

**కీలక పరిణామాలు :** కేటీఆర్ పైన ఫార్ములా ఈ రేసు కేసు విచారణ వేళ రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. పార్టీ నేతలతో కేటీఆర్, హరీష్ సమావేశమయ్యారు. కేసు విచారణ వేళ మిగతా 2లో..

## జమిలి ఎన్నికలపై జెపిసి తొలి భేటీ




న్యూఢిల్లీ బ్యూరో : 'ఒక దేశం-ఒకే ఎన్నిక' బిల్లును పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి) బుధవారం నాడిక్కడ తొలిసారి సమావేశమైంది. జమిలి ఎన్నికలపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనపైన ఇది దృష్టి సారించనుంది. బిజెపి ఎంపి పిపి చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల కమిటీ పార్లమెంట్ భవనంలో జరిపిన ఈ ప్రారంభ సమావేశానికి కేంద్ర శాసన, న్యాయ వ్యవహారాల మిగతా 2లో..

## ట్రంప్ బెదిరింపులకు తలొగ్గం



### జస్టిన్ ట్రూడో

: కెనడాను అమెరికాలో విలీనం చేసే ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తెరపైకి తెచ్చారు. తాజాగా ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. కెనడాను అమెరికాలో విలీనం చేసేందుకు తాను ఆర్థికశక్తిని ఉపయోగిస్తానంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ట్రంప్ మిగతా 2లో..

# తిరుపతిలో తొక్కిసలాట

- ఆరుగురు దుర్మరణం
- వైకుంఠ ద్వార దర్శనం క్యూలైన్లలో ఘటన
- చంద్రబాబు, జగన్ దిగ్భ్రాంతి
- నేడు బాధితులను పరామర్శించనున్న ముఖ్యమంత్రి



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుపతిలో ఘోరం జరిగింది. వైకుంఠ ద్వారదర్శన టోకెన్ల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు పోటెత్తడంతో తీవ్ర స్థాయిలో తొక్కిసలాట జరిగింది. అనూహ్యంగా జరిగిన ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వారిలో ముగ్గురు విశాఖకు చెరదిన వారు ఉన్నారు. మరో 44 మందికిపైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో, మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. తిరుపతిలోని విష్ణు నివాసం, సత్యనారాయణపురం బైరాగిపట్టెడ రామానాయుడు స్కూలు వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం నాడు తిరుపతికి వెళ్లి బాధితులను పరామర్శిస్తారని సిఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**ఏం జరిగింది :**

తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం శుక్రవారం (10వ తేది) నుంచి 19వ తేదీ వరకూ పది రోజుల పాటు జరగనున్న సంగతి తెలిసిందే. శుక్రవారం నాటి దర్శనం కోసం గురువారం తెల్లవారుజామున ఐదు గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది. దీనికోసం తిరుపతిలో ఎనిమిది ప్రాంతాల్లో 94 టోకెన్ జారీ కేంద్రాలను టిటిడి మిగతా 2లో..

## ఫ్యూచర్ సిటీ

### శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

హైదరాబాద్ మెట్రో విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్‌లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ మిగతా 2లో..

## ఏపీకి ప్రధాని మోదీ భారీ కానుకలు

### పండుగ చేసుకునే ప్రకటనలు!



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ వరాలను ఇచ్చారు. విశాఖలో 2.85 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నామని విశాఖలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.

**స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు లక్ష్యం: మోదీ**

దేశ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యపాత్ర పోషించడమే కాదు ఇక్కడి ప్రజలు కూడా కొత్త అభివృద్ధికి సిద్ధంగా ఉన్నారని ఏపీలో ప్రగతి పరుగులు తీస్తుందని చెప్పారు. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని సాధించడానికి, స్వర్ణ ఆంధ్రప్రదేశ్ చేరుకోవడానికి కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని అన్నారు.

**చంద్రబాబుతో కలిసి లక్ష్యాలను సాధిస్తాం**

60 ఏళ్ల విరామం తర్వాత దేశంలో మూడవసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పిన మోదీ మిగతా 2లో..

## అదాని కృష్ణపట్నం పోర్టుకు ఎక్సలెన్స్ అవార్డు




తోటపల్లిగూడూరు : అదాని కృష్ణపట్నం పోర్టుకు ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌కు ప్లాటినం కేటగిరీ కింద సేవా రంగంలో జాతీయ స్థాయి 18వ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు-2024ను అందుకుంది. కోల్‌కతాలోని తాజ్ బెంగాల్ హొటల్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శశి పంజా నుంచి పర్యావరణ శాఖ అదనపు ముఖ్య మిగతా 2లో..

## ప్రత్యర్థికి ఊహించని జగన్ షాక్

### సత్తెనపల్లిలో కొత్త ప్రయోగం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎత్తులు ఎవరికి అర్థం కావు. ఆయన్ను దగ్గర నుంచి చూసే వారికి కూడా తన తర్వాతి అడుగు ఎటు అనేది తెలియనివ్వని తత్వం ఆయనిది. అందుకే జగన్ ఎత్తులకు ప్రత్యర్థులు చాలా సార్లు తలలు పట్టుకున్నారు. తాజాగా ఆయన కొత్త ప్రయోగం చేశారు. అది చూసి ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలకు మైండ్ బ్లాక్ అయింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి పాలైన తర్వాత.. పార్టీ పూర్తి స్థాయి ప్రక్షాళణకు జగన్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే పార్టీలో యాక్టివ్ గా లేని నేతలను పక్కన పెట్టడంతో పాటు.. నియోజకవర్గాలకు మిగతా 2లో..

## రీ సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం జనవరి 8: ఫ్రీ ఓల్డ్ భూములు డేటా ఎంట్రీ, రెవెన్యూ సదస్సులలో అందిన భూ సంబంధిత ఫిర్యా దులు పరిష్కారం. రీ సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవిన్యూ అధికారులను ఆదేశిం చారు. బుధవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ సద స్సులు, ఫ్రీ ఓల్డ్ భూముల డేటా ఎంట్రీ, ఇత్యాది అంశాల పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో అందిన ఫిర్యాదులపై గ్రామాల వారీగా నివేదికలను రూపొందించాలన్నారు ఇప్పటికే పరిష్కరించిన కేసులపై సంబంధిత ఆర్డీవోలు ఆడిట్ చేయాలని ఆదేశించారు భూ వివాదాలకు చెక్ పెట్టే దిశగా రూపొందించిన మార్గదర్శకాలు అనుగుణంగా సమర్థవం తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సబ్జెక్టు వారీగా ఫిర్యా దులను విశ్లేషించి పరిష్కార దిశగా చర్యలు వేగవంతం మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## విద్వేష క్రతువు

విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పి) ఆదివారం నాడు విజయవాడ సమీపంలోని కేసరపల్లిలో నిర్వహించిన హైందవ శంఖారావం సమాజంలో విద్వేషాలు నూరిపోసేందుకు ఉద్దేశించిన క్రతువులా అనిపిస్తోంది. సభా వేదిక మీద నుంచి చేసిన ప్రసంగాలు ఆ లక్ష్యంగానే సాగాయి. భవిష్యత్ కార్యాచరణను నిర్దేశిస్తూ ప్రకటించిన డిక్లరేషన్ ఆసాంతం సమాజంలో అలజడి రేపేదిగా ఉంది. హిందూ దేవాలయాల నిర్వహణను హిందూ సమాజానికే అప్పగించాలన్నది డిక్లరేషన్ ప్రధాన డిమాండ్. గుళ్లను ప్రభుత్వ నియంత్రణ నుంచి తప్పించి స్వయంప్రతిపత్తి కల్పిస్తూ చట్టం చేయాలన్నారు. ఆక్రమణలకు గురైన దేవాలయ భూములను ప్రభుత్వం తిరిగి ఆయా దేవాలయాలకు అప్పగించకపోతే బలవంతంగా స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దేవాలయ సంస్థల్లో పని చేస్తున్న అన్య మతస్థులను తక్షణం తొలగించాలని అల్టిమేటం జారీ చేశారు. పండగలు, శోభాయాత్రల వంటి వాటిపై ఆంక్షలొద్దే వద్దని హూంకరించారు. తమ డిక్లరేషన్‌ను సాధించుకునేందుకు ఉద్యమం లేవదీస్తామని హెచ్చరించారు. ఆ విధంగా ప్రతిజ్ఞ సైతం చేయించారు. శంఖారావం డిక్లరేషన్ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనది. ప్రజా వ్యతిరేకమైనది. ఈ డిక్లరేషన్‌ను ప్రజాస్వామ్య వాదులంతా అభిశంసించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేవాలయాలపై పెత్తనం కోసమే విహెచ్‌పి ఒక పథకం ప్రకారం పని చేస్తోందని డిక్లరేషన్ బట్టి అర్థమవుతుంది. చరిత్రను పరిశీలిస్తే ఏ మతానికి చెందిన ప్రార్థనా మందిరాలైనా రాజులు, జమిందార్లు, ఆ తర్వాత బ్రిటిష్ ప్రభుత్వాల పరిధిలోనే ఉన్నాయి. లౌకిక దేశంలో ప్రభుత్వాల పరిధిలోనే ఉండాలి కూడా. రాజ్యాంగం పౌరులందరికీ మత స్వేచ్ఛ ఇచ్చింది. దానికి పరిమితులూ విధించింది. దేవాలయ వైదిక క్రతువుల్లో ప్రభుత్వ జోక్యం ఉండరాదు. వాటి పరిధిలోని విద్యాలయాలు, వైద్యశాలలు ఇతర సంక్షేమ కార్యక్రమాలు పరిపాలన, నిర్వహణ, వంటి లౌకిక వ్యవహారాలను ప్రభుత్వం చూడాలి. ప్రభుత్వ నియంత్రణ వలన ఆలయాలు అపవిత్రం అవుతున్నాయి కనుక వాటి నుంచి విముక్తి కల్పించాలనడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే. దేవాలయాలకు వెనకటి రాజులు, పోషకులు, జమీందార్లు, భక్తులు విలువైన ఆస్తులను అందించారు. వాటన్నింటి కబ్జా కోసమే ఈ ఆలయాల స్వాధీనం డిమాండ్‌గా కనిపిస్తోంది. ఉత్తరప్రదేశ్ లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వమే యు.పి లో దేవాలయాలన్నింటినీ ప్రభుత్వ అధీనంలోకి తెస్తూ చట్టం తెచ్చింది. అయోధ్య రామాలయం ట్రస్టులో ప్రభుత్వ ప్రతినిధులున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ ట్రస్టుపై ఉంది. ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న కాశీలోని విశ్వేశ్వరస్వామి ఆలయం ట్రస్టు సైతం ప్రభుత్వ పరిధిలోనే నడుస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆలయాలను ప్రభుత్వ చెర నుంచి విముక్తికి పోరాడతానంటోంది విహెచ్‌పి. ఈ రెండు నాల్కల వైఖరేంటి? శంఖారావాన్ని విహెచ్‌పి నిర్వహించినా బిజెపి ప్రధాన శక్తి అన్నది బహిరంగ రహస్యం. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, పార్టీ ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావడం ద్వారా అసలు విషయం అర్థమైపోతుంది. ఎపిలో బిజెపి ఉనికి కోసం ఎప్పటి నుంచో వెంపర్లాడుతోంది. కూటమి ప్రభుత్వంలో ఆ పని చేయాలని పథకం వేసింది. బిజెపి పెరగాలంటే దాని సహజ సిద్ధ ఎజెండా ప్రజల మధ్య విద్వేషాలు రాజేయడం. విహెచ్‌పి డిక్లరేషన్‌ను అందుకు ఉపయోగపెట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. గుళ్లను రాజకీయ కేంద్రాలుగా, పండగలను మత ప్రచార కార్యక్రమాలుగా మార్చే ప్రయత్నం చేస్తోంది. గత వైసిపి ప్రభుత్వంలో రామతీర్థం, అంతర్వేది, తిరుపతి వంటి వాటిని ముందుకు తెచ్చింది. కొంత కాలం లడ్డూ వివాదం, సనాతన ధర్మం అంది. ఇప్పుడు ఏకంగా దేవాలయాల స్వాధీనం అంటోంది. దేవాలయ భూముల్లో దశాబ్దాల నుంచి ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి పేదలు గెంటివేతకు గురవుతారు. మతం ప్రాతిపదికగా దేవాలయ సంస్థల్లో పని చేసేవారు, వ్యాపారాలు చేసే వారిపై నిషేధం రాజ్యాంగ విరుద్ధం.



సామాజిక న్యాయానికి విఘాతం కలిగిస్తాయి. ఇటువంటి కుట్రలను ప్రజలు అప్రమత్తతతో ఎదుర్కోవాలి. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌లో మతోన్మాద కుయుక్తులు సాగవని చాటాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## జెపిసి తొలి భేటీ

మంత్రిత్వ శాఖ అధికారులు హాజరై ప్రభుత్వ వాదనను వినిపించారు. అదే సమయంలో సిపిఎం సభ్యులు కె. రాధాకృష్ణన్‌తో సహా ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదిత బిల్లుపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఓ పెద్ద సూట్‌కేస్‌లో 18వేలకు పైగా పేజీల పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు. జమిలి ఎన్నికలపై ప్రతిపక్ష, బిజెపి ఎంపిల మధ్య తీవ్ర చర్చ జరిగింది. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, సిపిఎం నేత రాధాకృష్ణన్, ఆప్ నేత సంజరు సింగ్, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీతో సహా ప్రతిపక్ష ఎంపిలు ఖర్చు తగ్గుతుందనే అంశాన్ని ప్రశ్నించారు. మరోవైపు బిల్లుల్లోని నిబంధనలను బిజెపి ఎంపిలు సమర్థించారు. కాంగ్రెస్, టిఎంసి, సిపిఎం, డిఎంకె, ఆప్ తదితర పార్టీలు బిల్లుల్లోని రాజ్యాంగ ఉల్లంఘలను ఎత్తి చూపారు. "నిబంధనలు రాజ్యాంగానికి విరుద్ధంగానూ, ఫెడరలిజంపై దాడి చేసే విధంగానూ ఉన్నాయి" అని ఆందోళన వ్యక్తం చేశారు. "డబ్బు ఆదా చేయడం కంటే ప్రజల ప్రజాస్వామ్య హక్కులను సమర్థించడం చాలా ముఖ్యం" అని స్పష్టం చేశారు. బిల్లులు రాష్ట్రాల హక్కులకు భంగం కలిగిస్తున్నాయని విమర్శించారు. బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించడానికి జెపిసికి కనీసం ఒక సంవత్సరం సమయం ఇవ్వాలని ప్రతిపక్ష ఎంపిలు సూచించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఇవిఎం) అవసరమని కాంగ్రెస్ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఒకే దేశం- ఒకే ఎన్నిక ఆచరణ సాధ్యం కాని సంస్కరణ అని, ఈ అంశంపై అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని సిపిఎం ఎంపి కె. రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. కేంద్రం ప్రతిపాదించిన బిల్లులు రాష్ట్రాల అధికారాలను లాక్కుంటూ సమాఖ్య సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు.

## ట్రంప్ బెదిరింపులకు తలొగ్గం

వ్యాఖ్యలపై ట్రూడోతోపాటు లిబరల్ పార్టీ నేతలు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికశక్తి వల్ల దేశాల్ని విలీనం చేసే అవకాశం లేదని ట్రూడో సూచించారు. ట్రంప్ వ్యాఖ్యలకు తలొగ్గబోమని ఆయన స్పష్టం చేశారు. ఇరు దేశాలు అతిపెద్ద వాణిజ్యం, భద్రతా భాగస్వామిగా ఉండడం వల్ల ప్రయోజనం పొందుతాయి' అని ట్రూడో అభిప్రాయపడ్డారు. ఇక ట్రూడోకు మద్దతుగా ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ నిలిచారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపుల నుంచి కెనడా వెనక్కి తగ్గబోదని, ఆయన అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మెలానీ జోలీ ఆరోపించారు. 'మా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. మా ప్రజలే మాకు బలం. బెదిరింపులకు ఎప్పటికీ వెనక్కి తగ్గం' అని ఆయన ట్రంప్‌ను హెచ్చరించారు.

## కొత్త అధ్యక్షుడు

కీలక వ్యాఖ్యలు చేసారు. కేసు గురించి తాను చూసుకుంటానని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇది పెద్ద విషయం కాదన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని చెప్పుకొచ్చారు. పార్టీ శ్రేణులు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇదే సమయంలో పార్టీ నిర్మాణం.. కమిటీల ఏర్పాటు గురించి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు.

కొత్త అధ్యక్షుడిగా

ఈ ఏడాది పార్టీకి అధ్యక్షుడిని ఎన్నుకుంటామని కేటీఆర్ వెల్లడించారు. అయితే, ప్రస్తుత రాజకీయ పరిణామాల వేళ కేసీఆర్ తిరిగి అధ్యక్షుడిగా కొనసాగుతారా.. మరో ఆలోచన చేస్తారా అనేది పార్టీలో చర్చగా మారింది. కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగిస్తారనే చర్చ..అదే విధంగా బీసీకి ఇస్తారనే వాదన మధ్య కేసీఆర్ నిర్ణయం కీలకంగా మారుతోంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో కేసీఆర్ తానే అధ్యక్షుడిగా కొనసాగుతారని పార్టీలో మరి కొందరు చెబుతున్నారు. ఈ ఎన్నిక గురించి పార్టీ నేతల కు కేటీఆర్ దిశా నిర్దేశం చేసారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామని చెప్పారు.

కేటీఆర్ కు అండగా

తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డైవర్షన్ లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమి లేదని హరీష్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందని గుర్తు చేసారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. కేటీఆర్ కు కష్టం వస్తే బీఆర్ఎస్ పార్టీ కుటుంబం అంతా అండగా నిలబడుతుందని హరీష్‌రావు వెల్లడించారు.

## ఫ్యూచర్ సిటీ

ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం – ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్ – శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్ – మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేంత్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలి. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలి. అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి. జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలి. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (%ఎ+జూ%) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలి. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ షాక్

కొత్త సమన్వయకర్తలను తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాను జగన్ చాలా పర్సనల్ గా తీసుకున్నారు. గత రెండు సార్లు ఓటమి పాలైన గుంటూరు పార్లమెంట్ ను గాడిలో పెట్టేందుకు పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబును రంగంలోకి దింపారు. ఆయన కూడా చాలా దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే గతంలో అంబటి రాంబాబు ప్రాతినిధ్యం వహించిన సత్తెనపల్లి స్థానానికి ఖాళీ ఏర్పడింది. అక్కడ సీనియర్ లీడర కన్నా లక్ష్మీ నారాయణ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో సత్తెనపల్లి వైసీపీ క్యాడర్ కు తమ బాధలు చెప్పుకునేందుకు లీడర్ లేకుండా పోయారు. ఈ టైంలోనే కన్నాను ఢీ కొట్టేందుకు.. పార్టీని సూపర్ యాక్టీవ్ చేసేందుకు వైసీపీ సీనియర్ లీడర్, జగన్ కు అత్యంత సన్నిహితుడు, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణరెడ్డిని సత్తెనపల్లి ఇన్చార్జ్ గా పంపుతారని ఊహాగానాలు జోరుగా జరిగాయి. ఆర్కే వస్తే తమకు కూడా కొంచం కష్టమే అని కన్నా కూడా భావించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఎందుకంటే సత్తెనపల్లిలో రెడ్డి సామాజికవర్గ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అయితే జగన్ మైండ్ లో మరో వ్యక్తి ఉన్నారు అని ఎవరు ఊహించలేకపోయారు. ఈక్రమంలోనే తన మైండ్ లో ఉన్న నరసరావుపేటకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్, గతంలో సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా పనిచేసిన డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డిని ఆయన కుమారుడు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డిని జగన్ బుధవారం తాడేపల్లి పిలిపించుకున్నారు. ఈ వార్తలు నరసరావుపేట అంత గుప్పుమన్నాయి. గతంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సీటు ఇవ్వవద్దని డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి అడ్డం తిరిగారు. ఆక్రమంలో జగన్ గజ్జల కుటుంబానికి మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం గజ్జల బ్రహ్మారెడ్డిని నరసరావుపేట నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించబోతున్నారనే వార్తలు పల్నాడు జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా వ్యాపించేశాయి. అతడే కారణమంటూ" అయితే జగన్ ఇచ్చిన ట్విస్ట్ కు గజ్జల ఫ్యామిలీ కూడా ఒక రకంగా షాక్ కు గురవ్వడమే కాకుండా ఆశ్చర్యపోయారట. సత్తెనపల్లికి వెళ్లి పనిచేయాలని జగన్ ఆదేశించారని అది కూడా పార్టీ సీనియర్ అయిన గజ్జల బ్రహ్మారెడ్డిని కాకుండా ఆయన కుమారుడు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిని రంగంలోకి దింపాలని జగన్ ఆదేశించారని విశ్వసనీయ సమాచారం. అయితే ఎలాంటి రాజకీయ హిస్టరీ లేని సుధీర్.. కన్నా లాంటి సీనియర్ నేతను ఢీ కొట్టడం, సొంత నియోజకవర్గం నరసరావుపేట కాకుండా సత్తెనపల్లి వెళ్లాలనే జగన్ నిర్ణయం అందరిని ఒక్కసారిగా షాక్ కు గురి చేసింది. కన్నా మీదకు ఆర్కేను పంపిస్తారనుకుంటే కొత్తగా, సాఫ్ట్ గా ఉంటే డాక్టర్ ను తీసుకొస్తున్నారేంటని క్యాడర్ ఆశ్చర్యపోతున్నారు.

## తొక్కిసలాట

ఏర్పాటు చేసింది. దీంతో, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు బుధవారం ఉదయం నుంచే పిల్లాపాపలతో సహా వేచి ఉన్నారు. బైరాగిపట్టెడ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది ఒకరు అస్వస్థతకు గురికావడంతో ఆయనను ఆస్పత్రికి తరలించేందుకు క్యూ లైన్‌ను తెరిచినట్లు చెబుతున్నారు. టోకెన్లు జారీ చేసేందుకు క్యూలైన్లు తెరిచారని భావించిన భక్తులు ఒక్కసారిగా తోసుకురావడంతో తొక్కిసలాట జరిగినట్లు చెబుతున్నారు. అయితే, విష్ణువాసంలో తొక్కిసలాటకు కారణాలు తెలియరాలేదు. క్యూలైన్ల వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు లేవని భక్తులు చెబుతున్నారు. ఒత్తిడికి తగ్గట్టుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని సమాచారం. తొక్కిసలాట జరిగిన వెంటనే బాధితులను హుటాహుటిన అంబులెన్సుల్లో తిరుపతిలోని సిమ్స్, రుయా ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. అక్కడ ఆరుగురు మృతి చెందారు. వారిలో రాజేశ్వరి (42), విశాఖకు చెందిన రజని (47), శాంతి (40బీ లావణ్య (37), అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన నాయుడుబాబు (41), తమిళనాడు రాష్ఠం సేలంకు చెందిన మల్లెజ (50) ఉన్నారు.

**టిటిడి యాజమాన్యం, పోలీసుల నిర్లక్ష్యమే కారణం**

టిటిడి యాజమాన్యం, పోలీసుల నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట చోటు చేసుకుందని భక్తులు మండిపడుతున్నారు. రుయా ఆస్పత్రి ఎమర్జన్సీ ప్రాంగణం ఆర్తనాదాలతో మారుమోగింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు, టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, టిటిడి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్‌పి సుబ్బరాయుడు%ొ% రుయా ఆస్పత్రికి చేరుకుని చికిత్స ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన సందర్శకుల కుటుంబసభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. తమ వారి క్షేమ సమాచారం కోసం ఫోన్లలో ఆరా తీస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యులను సిపిఎం నాయకులు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం పరామర్శించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా యుద్ధప్రాతిపదికన భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

**చంద్రబాబు ఆగ్రహం**

సంఘటన విషయం తెలిసిన వెంటనే సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారుల తీరుపై అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. భక్తులు అధికంగా వస్తారని తెలిసినప్పుడు అందుకనుగుణంగా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మృతుల సంఖ్య పెరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలపాలైన వారికి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మరో ప్రకటనలో పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విచారం వ్యక్తం చేశారు.

**మెరుగైన వైద్య సేవలందించాలి : వైఎస్ జగన్**

తిరుమల తొక్కిసలాట ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిస్థితులు చక్కదిద్దేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రద్దీ నియంత్రణలో వైఫల్యం**

వైకుంఠ ఏకాదశి, ద్వాదశిలను పురస్కరించుకుని తిరుపతిలో ఏర్పాటు చేసిన ఎనిమిది టోకెన్ జారీ కేంద్రాల వద్ద సందర్శకులు రద్దీని దృష్టిలో ఉంచుకుని, టోకెన్ల జారీ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు నెల రోజులుగా టిటిడి కసరత్తు చేస్తున్నా, నియంత్రణలో వైఫల్యం చెందిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఎస్‌పి ఎల్.సుబ్బరాయుడు, టిటిడి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి శ్రీధర్ స్వయంగా పర్యవేక్షణ చేస్తూ రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేపట్టారు. ప్రెజర్ పాయింట్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించినా, కొందరు పోలీసుల ఓవర్ యాక్షన్ వల్ల తోపులాట చోటు చేసుకుందని తెలుస్తోంది.

**తొక్కిసలాటకు కారణం చెప్పిన టీటీడీ ఛైర్మన్**

తిరుపతిలో బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతిలో ఇలా జరగడం బాధాకరమన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందిస్తోందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

తొక్కిసలాట జరగడానికి కారణం అదే

వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ నేపథ్యంలో తిరుపతిలో జరిగిన తోపులాటపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. తిరుపతిలో ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదన్నారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారని, ఈ సందర్భంగా అధికారుల తీరుపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని సీఎం చెప్పారని వెల్లడించారు. టోకెన్లు జారీ చేసే ఒక సెంటర్‌లో డీఎస్పీ గేట్లు తెరిచారు. దీంతో తొక్కిసలాట జరిగింది. మొత్తం ఆరుగురు భక్తులు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఇప్పటి వరకు మృతుల్లో ఒకరిని మాత్రమే గుర్తించామని చెప్పారు. ఈ దుర్ఘటనలో క్షతగాత్రులను పరామర్శించేందుకు సీఎం చంద్రబాబు గురువారం తిరుపతికి వస్తున్నారని బీఆర్ నాయుడు తెలిపారు. మృతుల కుటుంబాలకు గురువారం పరిహారం ప్రకటిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు.

తిరుపతిలో తొక్కిసలాట: ఆరుగురు భక్తులు మృతి

వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ వేళ అపశృతి చోటు చేసుకుంది. టోకెన్ల కోసం భారీ సంఖ్యలో భక్తులు రావడంతో తీవ్ర తోపులాట జరిగింది. ఈ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో అస్వస్థతకు గురయ్యారు. వారందర్నీ రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీనివాసం వద్ద తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఉన్న కేంద్రంలో జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. వీరిని రుయా ఆస్పత్రికి తరలించారు. రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరో ఇద్దరు భక్తులు మృతి చెందారు. తిరుపతిలోని శ్రీనివాసం, సత్యనారాయణపురం బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల్లో భక్తుల మధ్య తోపులాట జరిగింది. తిరుపతిలోని ఏర్పాటు చేసిన 94 కౌంటర్ల ద్వారా గురువారం ఉదయం 5 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. అయితే, టోకెన్ల కోసం బుధవారం సాయంత్రమే భక్తులు భారీగా తరలివచ్చారు.

## భారీ కానుకలు

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదే ఏపీలో తన తొలి అధికారిక కార్యక్రమమని వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుతమైన స్వాగతం తనను అమితంగా ఆకట్టుకుందని మోదీ తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి మాటను గౌరవిస్తానని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తాను భరోసా ఇస్తున్నానని, కలిసికట్టుగా చంద్రబాబు లక్ష్యాలను సాధిస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

చంద్రబాబుకు ప్రధాని మోదీ కితాబు

దేశ అభివృద్ధిలో ఏపీ కీలక పాత్ర పోషించడమే కాకుండా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. దేశానికి ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరును ప్రశంసించారు. చంద్రబాబు ప్రతి మాటలో అభివృద్ధి, సంకల్ప స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. ఏపీ అభివృద్ధి తమ విజన్ అని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి దాదాపు 2.5 ట్రిలియన్ డాలర్లు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని మోదీ వెల్లడించారు.

ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం

ఏపీ ప్రతి లక్ష్యంలో ఎన్డీఏ ప్రభుత్వం భుజం భుజం కలిపి పని చేస్తుందని, లక్షల కోట్ల పథకాలను ఇచ్చి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. తాము కొత్తగా ప్రారంభిస్తున్న ఈ ప్రాజెక్టులతో ఏపీ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఏపీ ఐటీ, టెక్నాలజీకి కేంద్రంగా ఉందని, నూతన భవిష్యత్తు సాంకేతికతలకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

విశాఖ అగ్రశ్రేణి నగరంగా మారుతుంది

గ్రీన్ హైడ్రోజన్ అభివృద్ధి చెందుతున్న క్షేత్రమని ఏపీని కొనియాడారు. ప్రపంచంలోని అతి కొద్ది నగరాలలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే సదుపాయం ఉన్న అగ్రశ్రేణి నగరంగా విశాఖపట్నం నిలుస్తుందని అన్నారు. దీని వల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అంతకు ముందు విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. దీంతో రాష్ట్ర దీర్ఘకాలిక డిమాండ్ ను నెరవేర్చినట్లు అయింది.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోదీ

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం, పూడిమడకలో %చీ్టూజ% గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ – గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు కూడా నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 19 వేల 500 కోట్ల రూపాయల విలువైన రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ పార్కుకు శంకుస్థాపన చేశారు.

## ఎక్సలెన్స్ అవార్డు

కార్యదర్శి రోష్నిసేన్ అవార్డు అందుకున్నారు. సుస్థిరత, పర్యావరణ ఆవిష్కరణ, బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జగదీష్ పటేల్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రీ సర్వే అంశాలపై

చేయాలని ఆయన స్పష్టం చేశారు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని పున: ప్రారంభించనున్నదని, ఈ లోపుగా రెవెన్యూ సదస్సులో అందిన ఫిర్యాదులను రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు కోనసీమ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులలో 30 రెవిన్యూఅంశాలకు సంబ%శీ%ధించి 4,212 అర్జీలు అందాయన్నారు,అసైన్డ్ ఫ్రీ ఓల్డ్ భూములు, అన్ రిజిస్టర్డ్ ఫ్రీ ఓల్డ్ భూములు, రిజిస్టర్ ఫ్రీ హోల్డ్ భూములు, గ్రామ సర్వీసు ఈనా%శీ% భూములు, రిజిస్టర్ ఫ్రీ ఓల్డ్, ఈనాం భూములు, చుక్కల,షరతుల పట్టా భూములు డేటా ఎంట్రీ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మండ ల స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామాలు వారిగా కార్యా చరణ ప్రణాళిక రూపొందించి జాప్యాలకు తావు లేకుండా నాణ్యతతో పరిష్కార మార్గాలు సూ చించి ఎండార్స్మెంట్ చేయాలని ఆదేశించారు పరిష్కరించిన కేసులలో యాదృచ్ఛికంగా గ్రామానికి యాదృచ్ఛికం గా ఐదు కేసులను క్షేత్ర స్థాయిలో విచారించి ఎండా ర్స్మెంట్ కచ్చితంగా ఉన్నదే లేనిది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏవైనా లోపాలు గుర్తించినట్లయితే సంబంధిత బృంద సభ్యులపై చర్యలకు ఉపక్రమించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా భూవివాదాలకు చెక్ పెట్టే విధంగా తగాదాలు భూ, రహదారుల ఆక్రమణలు రికార్డులలో వ్యత్యాసాలు సరిచేయాలని ఆదేశించారు. పట్టా భూములు ప్రభుత్వ భూములు సరి హద్దులను కూడా నిర్ది ష్టంగా ఏర్పాటు చేయా లన్నారు. ఫ్రీ ఓల్డ్ భూ ములు తనిఖీ డేటా ఎంట్రీ ప్రక్రియలలో జాప్యాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేప ట్టాలన్నారు ప్రతిరోజు రెవెన్యూ అంశాలకు కొంత సమయం కేటాయించి నిర్దేశత లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ప్రతి రెవెన్యూ అంశం ఆన్లైన్లో ప్రతిబింబించే విధంగా పటిష్టమైన చర్యలను గైకొనాలన్నారు. ప్రతి చిన్న విస్తీర్ణం కూడా ఆన్లైన్ డేటా ఎంట్రీ చేయాలని గడువులు విధించారు. రి వెరిఫికేషన్, డేటా ఎంట్రీ లలో ఎటువంటి గ్యాప్ లు ఉండరాదన్నారు. కేసుల స్థితిగతులపై ముందుగా క్షేత్రస్థాయిలో విచారించి అధ్యయనం చేస్తూ ఆమోద యోగ్య మైన పరిష్కార మార్గాలను అన్వేషించి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు రెవిన్యూ సదస్సుల ఫిర్యాదులు పరిష్కారంలో ప్రజా సంతృప్తి అంతిమ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. నూటికి నూరు శాతం పరిష్కార సరళి అర్జీదారునికి సంతృప్తికరంగా ఉన్నప్పుడే ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా %శీ%తి, కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్, భూ పరిపాలన ఉప తాసిల్దార్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం / జనవరి/9/2025

www.viswamvoice.com




### సీతానగరం మండలంలో పలు కుటుంబాలకు

## బత్తుల వెంకటలక్ష్మి పరామర్శ





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో కాంద్రు విశ్వనాథం కుమారుడు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. రఘుదేవపురంలోనే పుక్కల శ్రీను తండ్రి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. మిర్తిపాడు గ్రామంలో వాకలపూడి రామకృష్ణ తల్లి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### "గేమ్ ఛేంజర్" మృతులకు మరో

## పది లక్షల నష్టపరిహారం





**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగు చలన చిత్ర కథానాయకుడు కొణిదెల రామ్ చరణ్ నటించగా రాజమహేంద్రవరంలో ఆదివారం నిర్వహించిన "గేమ్ ఛేంజర్" చలన చిత్రం ముందస్తు విడుదల వేడుకకు హాజరై తిరిగి వెళుతూ మార్గం మధ్యలో మరణించిన ఇద్దరు అభిమానుల కుటుంబీకులకు మెగా అభిమానులు రూ. 10,00,000 లను నష్టపరిహారంంగా అందించారు. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్ (22) అనే ఇద్దరు ఫ్యాన్స్ రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. వాళ్లిద్దరూ బైకు మీద ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో వడిశలేరులో ప్రమాదవశాత్తు ఒక వ్యాన్ ఢీ కొట్టడంతో మరణించారు. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఎవరూ పట్టించుకోలేదని బాధిత కుటుంబాల ఆవేదన చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ ఎంపీ తంగెళ్ళఉదయ్ శ్రీనివాస్ నేరుగా చెరొక రూ. 5 లక్షలను తొలుత నష్టపరిహారాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆ దుస్సంఘటనకు కాకినాడ జిల్లా చిరంజీవి యువత, రామ్ చరణ్ అభిమానులు కూడా చలించిపోయి ప్రతిస్పందించారు. వారు కూడా తమ వంతు బాధ్యతగా కాకినాడలో బుధవారం ఉదయం మృతుల తండ్రి, తల్లిని కలిసి చిత్ర ఒక్కో కుటుంబానికి చెరో రూ. 5,00,000 చొప్పున విడి విడిగా చెక్కుల రూపంలో కథానాయకుడు రామ్ చరణ్ తరపున అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి ఏడిద బాబీ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి), కాకినాడ జిల్లా చిరంజీవి యువత కోశాధికారి గోదశి పుందరిష్, సభ్యులు చింతకాయల చిన్ని, గరగా రామ్, విజ్జన శివ పాల్గొన్నట్టు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) శంఖవరం మండలం కత్తిపూడిలో మీడియా ప్రకటన విడుదల చేశారు.

### కనుమరుగై పోతున్న సంప్రదాయ

## క్రీడలను కాపాడుదాం

సంక్రాంతి సంప్రదాయ క్రీడలను ప్రోత్సహిద్దాం.. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు

### ప్రత్తిపాడులో సంక్రాంతి సంప్రదాయ క్రీడలు



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సంక్రాంతి అంటేనే సంప్రదాయ క్రీడలకు ప్రతీక. పల్లెల్లో, పట్టణాల్లోని అందరూ కూడా కలిసి సంక్రాంతి వేడుకలను నిర్వహించుకోవాలని కోరుకుంటారు. సంక్రాంతికి నిర్వహించుకునే సంప్రదాయ క్రీడలను, క్రీడా పోటీలను ప్రోత్సాహిద్దాం ...కనుమరుగై పోతున్న సంప్రదాయ క్రీడలను కాపాడుదాం... వీటిని మరింత ముందుకు తీసుకు వెళదామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రత్తిపాడు పోలీసుశాఖ ఆధ్వర్యంలో రాబోయే సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామీణ సంక్రాంతి సంప్రదాయ క్రీడలు పేరిట మండల స్థాయిలో కబడ్డీ క్రీడా పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్య అతిథిగా ప్రారంభించిన ఎమ్మెల్యే సభలోని క్రీడాకారులు, పోలీసులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పోటీ అన్నాక విజయాపజయాలు సహజం. అపజయం విజయానికి ఓ సంకేతం. అపజయాన్ని సానుకూలంగా తీసుకోవాలి. పోటీల్లో పాల్గొనడమే ఒక విజయం. క్రీడల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ గెలుపోవటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే కోరారు. రాబోయే కాలంలో విజయానికి మరింతగా కృషి చేయాలని ఎమ్మెల్యే క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలు మరుగై పోకూడదు. మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను సంక్రాంతి పండుగ పేరిట తెలుగు ప్రజల సంప్రదాయాలను గుర్తు చేస్తూ, క్రీడలను ప్రోత్సహిస్తున్న పోలీస్ శాఖ అధికారులు అభినందనీయులు అన్నారు. ఎందుకంటే ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో తప్ప అంతగా ఎక్కడా కనిపించడం లేదు. చాలా వరకూ మరుగున పడుతున్నాయి. మరుగున పడుతున్న క్రీడా పోటీల సంస్కృతిని కాపాడు కోవాలనే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించడం అభినందనీయం. గ్రామీణ యువ క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషకరమైన విషయం. రాబోయే కాలంలో కూడా క్రీడాకారులు మరింతగా రాణించాలి. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు అందరినీ అభినందిస్తు ఉన్నాను అన్నారు. యువతకు, పోలీసులకు మధ్య ఏదైనా చిన్న చిన్న అవగాహన లోపాలు ఉంటే వాటిని తొలగించు కోవాలని కోరుతున్నాను అన్నారు. రాబోయే కాలంలో కూడా ఇటువంటి సంప్రదాయ క్రీడలను, పోటీలను నిర్వహించి విద్యార్థులు, క్రీడాకారులను ప్రోత్సహించాలని, తద్వారా గ్రామాల్లో ప్రజలు, యువత, పోలీస్ శాఖ మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సంస్కృతీ, సంప్రదాయాలను మరింతగా ముందుకు తీసుకు వెళ్లాలని పోలీసు శాఖాధికారులను ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డి.ఎస్.పి. డి. శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు, ప్రత్తిపాడు ఎస్ఐ. లక్ష్మీకాంతం, పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.



### మండల కేంద్రంలో విచ్చలవిడిగా

## గుట్కా వ్యాపారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో యథేచ్ఛగా గుట్కా విక్రయాలు కొనసాగుతున్నాయి. యువత గుట్కాకు బానిసై క్యాన్సర్ బారిన పడి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుట్కా విక్రయాలను బ్యాన్ చేసినా కొందరు అక్రమార్కులు విక్రయాలు చేపడుతున్నారు. పట్టణాల నుంచి మారుమూల పల్లెలకు గుట్కా రవాణా చేస్తున్నారు. కిరాణా,పాన్ షాప్ లను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు చేపడుతున్నారు. మండల కేంద్రంలో అయితే కిరాణా,పాన్ షాపుల్లో గుట్కా అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతోంది. అధికారుల తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వ్యాపారులు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు గుట్కా వ్యాపారులు నుంచి అధికారులు నెల వారి మామూళ్లు ముడుతుండడంతో చూచి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే వాదనలు ఆ నోటా..ఆ నోటా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజా ఆరోగ్యానికి హానిచేసే గుట్కా విక్రయాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాసంఘాలు అంటున్నాయి. మండలంలోని కిరాణా దుకాణం యజమానులు దొరక నివ్వకుండా దాచి మరీ అమ్మకాలు జరుపుతున్నారు. పాన్ షాపుల్లో బహిరంగంగానే అమ్ముకుంటున్నారు. యువత నుంచి వృద్ధుల వరకు బానిస అవుతున్నారు. ఉదయంలేచిన దగ్గరనుంచి పడుకునేవరకు నోట్లో గుట్కా,కౌనీ లేకుండా ఉండ లేకపోతున్నారు. ప్రభుత్వం నిషేధం విధించడంతో గుట్కను రూ. 20 చొప్పున,కౌనీ ను 30రూపాయలకు అమ్ముతున్నారు. చాలామంది గుట్కా తినడంతో నోటి క్యాన్సర్,బోన్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. గుట్కా రవాణాపై అధికారులు నిఘా పెడితేనే అడ్డుకట్ట వేయవచ్చుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. గుట్కా రవాణా చేసే ముఠా తెల్లవారుజామున షాపులకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. కొంతమంది ముఠాగా ఏర్పడిన ఈ దందాలో రూ. లక్షలలో చేతులు మారుతున్నట్లు వినికిడి. గుట్కాకు బానిసై మండలంలో ఎంతోమంది మరణించిన సందర్భాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్కా అమ్మకాలపై నిఘా పెట్టాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. గుట్కా వ్యసనం ప్రజల్ని,యువత ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని మండల వైద్యాధికారి ఏ వి కె చైతన్య తెలియజేస్తున్నారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని లేకుంటే వారి భవిష్యత్తు నాశనం అవుతుందని గుట్కాలో ఉండే నైత్రికాప్స్ అనే రసాయనం ప్రాణాలను కబళిస్తుందని నోటి క్యాన్సర్,కాలేయ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయని డాక్టర్ చైతన్య ప్రజలకు అవగాహన కల్పించే దిశగా తెలిపారు.






## సిపిఎస్ రద్దు చేయాల్సిందే



**కాకినాడ విశ్వంవాయిస్ న్యూస్ ; :** సిపిఎస్‌ను రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాల వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ స్వర్ణోత్సవాల రాష్ట్ర మహాసభ తీర్మానించింది. కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో నాలుగు రోజులపాటు జరిగిన ఈ మహాసభ బుధవారం ముగిసింది. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన చివరిరోజు ప్రతినిధుల సభలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిల కోసం యుటిఎఫ్ కార్యాచరణ తీసుకుందని తెలిపారు. ఫిబ్రవరి 17 నుంచి ఆందోళన కార్యక్రమాలు మొదలు పెడతామన్నారు. దీనికోసం ఫిబ్రవరి 2న విజయవాడలో సన్నాహక సదస్సు జరుగుతుందని తెలిపారు. ఆ తర్వాత ఉత్తరాంధ్ర, గోదావరి, ఉత్తర రాయలసీమ, దక్షిణ రాయలసీమల్లో సన్నాహక సమావేశాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది.

**బకాయిల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : కాకినాడ ఎంపి ఉదయ్ శ్రీనివాస్**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారానికి కృషి చేస్తానని కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. చివరి రోజు మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంలో ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉందన్నారు. కూటమి సర్కారు హయాంలో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు. భవిష్యత్తులో యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లోనూ భారీ ఎత్తున పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి నివేదిస్తూ విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసే తత్వం యుటిఎఫ్ ప్రత్యేకత అని అన్నారు. నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అని పేర్కొన్నారు. కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విబి.తిరుపాణ్యం మాట్లాడుతూ 140 సంవత్సరాల చరిత్ర కలిగిన రాష్ట్రంలో రెండవ అతిపెద్ద ప్రభుత్వ కళాశాల అయిన పిఆర్ కళాశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల రాష్ట్ర మహాసభ జరుపుకోవడం హర్షణీయమన్నారు.

### ప్రాథమిక పాఠశాల వ్యవస్థను

## పునరుద్ధరించాలి



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడప్రాథమిక పాఠశాల వ్యవస్థ(1 నుంచి 5 తరగతులు)ను పునరుద్ధరించా లని యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. కాకినాడలో జరుగుతున్న స్వర్ణోత్సవ మహాసభ బుధవారంతో ముగిసింది. చివరి రోజు రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రతినిధుల సభ జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని యాజమాన్య పాఠశాలలను ఒకే విద్యా గొడుగు కిందకు తెచ్చేందుకు యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు. అవసరమైతే ఎల్‌కెజి, యుకెజిలను కూడా వీటిలోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసం మాతృభాషలో జరగాలన్నారు. హైస్కూల్లో రెండు మీడియంలలో బోధన కొనసాగించాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సాంకేతిక స్పృహ పెంపొందించాలన్నారు. అనంతరం రాష్ట్రంలో 26 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో జిల్లాల వారీగా విశ్లేషణ జరిపి చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమాల నిర్వహణా బాధ్యతలు చేపట్టిన కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నగేష్, టి.చక్రవర్తి మాట్లాడుతూ ఈ మహాసభకు సహకరించిన ప్రజాసంఘాలకు, వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ప్రసాదరావు, చిలుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిల కోసం యుటిఎఫ్ కార్యచరణ తీసుకుందని చెప్పారు.చివరి రోజు మహాసభలో కాకినాడ ఎంపీ ఉదరుశ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల బకాయిల విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రభుత్వం త్వరలో వీటిని చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం జల జీవన్ పథకం నిధులు రూ. 21 వేల కోట్లను సక్రమంగా ఖర్చుపెట్టలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయ సంఘమన్నారు. స్వర్ణోత్సవాలు జరుగుతున్న కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విబి.తిరుపాణ్యం మాట్లాడుతూ తమ కళాశాలలో యుటిఎఫ్ సర్ణోత్సవాలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికయుటిఎఫ్ రాష్ట్ర మహాసభ చివరి రోజు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కెఎస్ఎస్.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కె.సురేష్ కుమార్, ఎఎన.కుసుమకుమారి, కోశాధికారిగా ఆర్.మోహన్‌రావు, 15 మంది రాష్ట్ర కార్యదర్శులతో నూతన కమిటీ ఏర్పడింది. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా టిఎస్ఎన్ఎల్.మల్లేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులుగా కె.సురేష్ కుమార్, ప్రచురణాల కమిటీ చైర్మన్‌గా ఎం.హనుమంతరావు, కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యయన కమిటీ అధ్యక్షులుగా పి.బాబు రెడ్డి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ మహాసభను ఘనంగా నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి కార్యకర్తలను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో సభ్యత్వం జనరల్ ఫండ్ అధికంగా వసూలు చేసిన శాఖలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సభలో పలు కొత్త పుస్తకాలను ఆవిష్కరించారు. నాలుగు రోజులుగా అనేక సాంస్కతి కార్యక్రమాలు ప్రదర్శించిన ఉపాధ్యాయ బృందాలకు బహుమతులు అందించారు.

## విధుల నుంచి తొలగింపుపై ఆవేదన

**యు.కొత్తపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :** విఒఎ విధుల తనను అకారణంగా తొలగించారంటూ ఉప్పాడ-2 విఒఎ తిరంశెట్టి చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తన ఇద్దరు చిన్నారులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. తాను గత 16 నెలలుగా వెలుగు కార్యాలయంలో విఒఎగా విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. నాటి ఎపిఎం షకీనా ప్రియదర్శిని విఒఎగా బాధ్యతలు అప్పగించారని, నాటి నుంచి నేటి వరకూ ఉప్పాడ-2 విఒఎగా విధులు నిర్వరిస్తున్నట్లు చెప్పారు. అయితే ఆన్‌లైన్‌లో నేడు తన పేరు తొలగించారని, దీనికి కారణం ప్రస్తుత ఎపిఎం అని ఆమె ఆరోపించారు. తాను ఇద్దరు చిన్నారులతో ఉన్నానని, తన కుటుంబ పోషణ ఎలా అని ఆమె ప్రశ్నించారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, కలెక్టర్, డిఆర్‌డిఎ పీడీల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. దీనిపై ఎపిఎం తౌడును వివరణ కోరగా గ్రామ సంఘాల సభ్యులు చేసే తీర్మాణాలకు అనుగుణంగానే విఒఎల నియామకాలు, తొలగింపులు ఉంటాయని, ఎపిఎం, సిసిలకు ఎటువంటి ప్రమేయం ఉండదని వివరణ ఇచ్చారు.



## కే.పెదపూడిలో ఫ్లెక్సీలు రంగా విగ్రహం తొలగింపు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం కె.పెదపూడి సెంటర్లో అను మతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో పాటు మంగళవారం అర్ధరాత్రి ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని పోలీస్ బందోబస్తుతో బుధవా రం తొలగించారు. రావులపాలెం సిఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పి. గన్నవరం, నగరం ఎస్సైలు బి. శివకృష్ణ, ఎ.చైతన్యకుమార్ తమ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సమక్షంలో తొలగించారు. ఒక దశలో కిరోసిన్ పెట్రోలు పోసుకుంటామని పోలీసులను బెది రించడంతో సీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ గంట తీవ్రంగా శ్రమించి రంగ విగ్రహాన్ని పూర్తిగా తొలగించారు. అయితే మళ్లీ ఒక గంట తర్వాత జనసేన నాయకులు సిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ ఆధ్వర్యంలో జన సైనికులు భారీగా కే పెదపూడి సెంటర్‌కు చేరుకొని తొలగించిన స్థానంలోనే మళ్లీ రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

## చందన అలంకారంలో శ్రీనివాసుడు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశిట వైకుంఠ ఏకాదశి ఈ సందర్భంగా భట్ల పాలెం వెంకటేశ్వరస్వామివారికి విశేష చందనోత్సవం ఊచందన అలంకారం దర్శనము జరుగు తుందన్నారు. ఉదయం 4.00 గంటలకు శ్రీ భోగ శ్రీనివాసమూర్తికి పంచామృత అభిషేకము సహస్రనామార్చన నీరాజన మంత్ర పుష్పములు అనంతరం ఉత్తర ద్వారము దర్శనం జరుగుతుందన్నారు. స్వామివారు చందనలంకారంలో దర్శనం ఇవ్వడం ఇక్కడ ప్రత్యేకత. కోనసీమలో ఎక్కడ జరగనటువంటి ఈ చందనోత్సవం అలంకారం భట్లపాలెంలో చెయ్యడం చాలా విశేషమైనటువంటిదని ఆలయ అర్చకులు సుదర్శనం చింటూ తెలిపారు.



### అభ్యసన స్థాయి మెరుగుదలకు
## 'తర్ల్' కార్యక్రమం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతుల విద్యార్థుల అభ్యసనా స్థాయిని తరగతుల వారీగా సాధనకు 'తర్ల్' ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు తెలిపారు. మండ లంలోని కురకాళ్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను ఆయన బుధవారం సందర్శించారు. ప్రతి తరగతిలో విద్యార్థి సంబంధిత తరగతికి సంబంధించిన అభ్యసనా సామర్థ్యాలను సాధించాల్సి ఉంటుందన్నారు. లెర్నింగ్ లాస్ లేకుండా ఉండేం దుకు 3,4,5 తరగతులకు టీచింగ్ ఎట్ రైట్ లెవల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గతేడాది జూలై నెలలో జిల్లాలో 1,253 పాఠశాలల్లో తర్ల్ బేస్ లైన్ పరీక్షలో 23,513 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. మంగళ బుధవారాల్లో నిర్వహించిన మిడ్లైన్ పరీక్ష ఫలితాన్ని త్వరితగతిన ఆన్లైన్ చేసే కార్యక్రమాన్ని మండల విద్యా శాఖాధికారులు పర్యవేక్షించాలన్నారు. సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా నేతృత్వంలో మిడ్‌లైన్ పరీక్ష జిల్లాలో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించిన అనంతరం హెచ్‌ఎంకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట సీఆర్‌పీ వాసంశెటి సీతాధనలక్ష్మి పాల్గొన్నారు. అంతకు ముందుగా సోమేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతిని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

### మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఈవో





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో 19,217 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కానున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా తెలిపారు. మండలంలోని మాచవరం జెడ్పీ ఉన్నత పాఠశా లను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 237 ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, 171 ప్రైవేట్ పాఠశాలల నుంచి 19,217 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతారన్నారు. వీరి కోసం జిల్లా వ్యాప్తంగా 111 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలున్న పాఠశాల లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు ద్వారా స్టడీ మెటీరియల్‌ను అందజేసినట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో ఉదయం, సాయం త్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పది విద్యార్థుల శతశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఇటీవల జరిగిన సమ్మేటివ్-1 పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.


**ప్రధాని పరీక్షా పే చర్చాకు 87,076 మంది నమోదు:**

ప్రధానమంత్రి పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా 87,076 మంది నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 80,237 మంది విద్యార్థులు, 5,372 మంది ఉపాధ్యా యులు, 1,467 మంది తల్లిదండ్రులున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాని పరీక్షా పే చర్చాలో పార్టిసిపేట్ చేసేందుకు కేంద్ర ప్రభు త్వం వచ్చిన ఎంట్రీలను పరిశీలించి, బెస్ట్ ఎంట్రీలకు ఆహ్వానం పలుకుతుందన్నారు. ప్రధాని పరీక్షా పే చర్చా కార్యక్రమంపై మరింత అవగాహన పెంచేందుకు సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు, ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికా రులు, సీఆర్ఎంటీలు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

**84,378 మంది విద్యార్థుల షూ కొలతల నమోదు**


వచ్చే ఏడాది విద్యార్థులకు ఇచ్చే షూ కొలతల నమోదు ప్రక్రియ పూర్తైనట్లు డీఈవో డాక్టర్ బాషా తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని 84,378 మంది విద్యార్థులకు వారి పాదాల కొలతల ఆధారంగా షూ సైజ్ ఇండెంట్‌ను యాప్‌లో ప్రధానోపాధ్యాయుల నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తైనట్లు ఆయన తెలిపారు.

### ఆరోగ్యశ్రీకి మంగళం
### పాడాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం
## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండేటి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వినత పత్రం అందజేసారు, ఈ సందర్భంగా సందర్భం గా జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఆరోగ్యశ్రీ అని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్. వైయస్ రాజశేఖర్‌రెడ్డి మానస పుత్రిక ఈ పథకం ప్రాణాలు తీసే జబ్బు వచ్చినా సంజీవని లాంటి ఆరోగ్య ఈ పథకాన్ని కూటమి సర్కారు అనారోగ్య శ్రీ గా మార్చినది, మూడు వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా వైద్య సేవలు నిలిచే దాకా చూడటం అంటే పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర ఇదంతా, ఆరోగ్యశ్రీ పథకాన్ని మంగళం పాడి ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ఆరోగ్యశ్రీ నిర్వీర్యం చేస్తూ వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితపత్తుల సుభాషిణి, ఏ సి సి మెంబర్ యాలగడ్డ రవీంద్ర, పిసిసి మెంబర్ మాచవరపు శివన్నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం సురేష్ బాబు, ముషణి రామకృష్ణ రావు, వడ్డీ నాగేశ్వరరావు, బొంతు రాజేంద్రప్రసాద్, నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి కొండేటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి వినోద్, ఏలేశ్వరం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దయచేసి నన్ను రక్షించండి..అధికారులకు నా విన్నపం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం నాగులంక గ్రామానికి చెందిన గుబ్బల వీర రాఘవులు భార్య గుబ్బల కుమా రి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జీవనోపాధి నిమిత్తం చూస్తూ ఉండగా... కాకినాడకు చెందిన 1) పోలిమాటి లక్ష్మి ఏ దివ్య కోకిల మరియు ఆమె కుమారుడు 2)శివ వారితో పాటు గా రామచంద్రపురం చెందిన 3) గొట్టి వెంకటకృష్ణ అనువార్లు ప్రభుత్వం తరఫున గుర్తింపు పొందిన గల్ఫ్ ఏజెంట్లుగా చెప్పి బెహరన్ దేశంలో చిన్న ఇంటిలో పనికి కుదు ర్చుతామని చెప్పి నెలకు 30,000/- రూపాయల జీతం ఇచ్చే లాగున ఉద్యోగం కలిపిస్తామని చెప్పి నమ్మించి గత నాలుగు నెలల క్రితం హైదరాబాద్ ఎయిర్పో ర్టుకు తీసుకువెళ్లినట్లు, అక్కడ దురుద్దేశపూర్వకంగా లక్ష రూపాయలు ఇస్తేనే బెహరన్ దేశం పంపిస్తామని లేకపోతే వెనక్కి పంపించేస్తామని బెదిరించడంతో చేసేది ఏమీ లేక గుబ్బల కుమారి తన భర్త వీర రాఘ వులు కలిసి బంధువుల ద్వారా అప్పు తీసుకుని అప్పటికప్పుడు లక్ష రూపాయలు ఇవ్వగా బెహరన్ దేశం పంపించినట్లు, అక్కడ చిన్న ఇంట్లో పనికి పెడతామని చెప్పి 30 మంది జనం ఉన్న మూడు స్టేర్ల బిల్డింగులో ఒక్కదాన్నే అందరి పనులు, వంట పనులు, మూడు స్టేర్ల క్లీనింగ్ అందరి బట్టలు ఉతక డం వంటి సమస్త పనులు చేయి స్తూ సరైన తిండి పెట్టకుండా వచ్చిన అనారోగ్యానికి మందులు కూడా ఇప్పించకుండా శారీరకం గా మానసికంగా వేధిస్తున్నట్లు, తనను బాధ పెడుతున్న విష యం పంపిన పై ఏజెంట్లను గుబ్బల కుమారి మరియు ఆమె భర్త కలసి పై ఏజెంట్లను వేరే ఏదైనా చిన్న ఇల్లులో పనికి పెట్టండి లేదా ఇండి యాకు తిరిగి పంపించేయమని వేడుకోగా, అంతట పై ఏజెంట్లు అదనంగా ఇంకో లక్ష రూపాయలు కడితేనే ఇండియాకు పంపిస్తామని లేకపోతే మీకు నచ్చినట్టు చేసుకోండి అని బెదిరి స్తున్నారు. అంతట చివరకు చావే శరణ్యం అంటూ ప్రభుత్వ అధికారులు మరియు సీఎం డిప్యూటీ సీఎం తమకు న్యాయం చేసి ఇండియాకు రప్పించి ప్రాణాలు కాపాడాలని వేడుకుంటూ వీడియో కూడా పెట్టినది. జరిగిన విషయయం గత వారం రోజుల క్రితం జిల్లా ఎస్పీకి మరియు స్పందనలో కలెక్టర్‌కి ఫిర్యాదు ఇచ్చినా ఇప్పటికీ నకిలీ ఏజెంట్లపై ఏ విధమైన చర్యలు లేవు, అంటూ బాధిత కుటుంబం వాపోతున్నట్టు సమాచారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలు చొరవ చూపించి ఇండియన్ ఎంబసీకి లెటర్ పెట్టి అర్జెంటుగా రప్పించకపోతే ఆమెకు చావే శరణ్యం, అంటున్న కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇచ్చి మూడు రోజులై నా కూడా చర్యలు శూన్యం ఆమె చనిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వీడియో కాల్ చేస్తుంటే కుటుంబ సభ్యులు విలవిలలాడుతున్న దృశ్యాలు.

### మున్సిపాలిటీ స్కూల్‌లో
## పెండింగ్ పనులు పూర్తి చెయ్యాలి




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మున్సిపాలిటీ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డివ స్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా మున్సి పాలిటీ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని,అయితే కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో 6 హైస్కూల్స్,16 వరకు ఎలిమెంటరీ స్కూల్స్ ఉన్నా యని, ఈ పాఠశాలల్లో బడుగు, బలహీన,పేద వర్గాల విద్యార్థులు వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మున్సి పాలిటీ పాఠశాలల్లో టీచర్స్ పోస్టులు భర్తీ చేయక విద్యార్థులకు సరైన విద్యబోధన అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ ద్వారా 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, చింతా రాజారెడ్డి పి.డి.ఎస్.యు ఎ.అంజలి, బి.సురేఖ, వి.సంహిత, పి.నాగదేవి, రక్షిత రమణి, సదా లక్ష్మీ దేవి, సి.హెచ్ సుచిత్ర పాల్గొన్నారు.

### ఇసుక తవ్వకాలకు సర్వే నిర్వహించి
## అనుమతులు మంజూరు చేయాలి
### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా పట్టా భూములలో ఉన్న ఇసుక తవ్వకాలకు సంబంధించి దరఖాస్తులపై ప్రాధా న్యత క్రమంలో సర్వే నిర్వహించి అనుమతులు మం జూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ కమిటీ సభ్యుల ను ఆదేశించారు బుధ వారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇసుక రీచులలో త్రవ్వకా లను సాధ్యమైనంత ఎక్కువగా నిర్వహిస్తూ స్టాక్ యార్డు లలోనూ వినియోగదా రుల డిమాండ్ కు అనుగుణంగా సరఫరా చేయాలని ఆదేశించారు. సెమీ మేకనైజ్డ్ రీచుల నుండి లక్ష్యాలకు అనుగుణంగా స్టాక్ యార్డుకు ఇసుకను ఎక్కువగా తరలించాలని ఆదేశించారు. కొత్తగా ఏజె న్సీలు నియమించిన మూడు రీచులలో వారం రోజులలో ఇసుక త్రవ్వకా లు ప్రారంభించాలని ఆదే శించారు. ఎక్కడ అక్ర మంగా ఇసుక తర లింపుకు ఆస్కారం లేకుండా సీసీ కెమెరాలు నిఘా మరియు పర్యవే క్షణ వ్యవస్థలను బలో పేతం చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ త్రవ్వకాలు పేరిట వివిధ ప్రసార మాధ్యమాలలో వస్తున్న అవాస్తవా లు, ప్రతికూల వార్తలపై క్షేత్రస్థాయిలో విచారించి వాస్తవాలతో రీజాయిం డర్స్ (ఖండన వార్త) తయారుచేసి సంబంధిత పత్రికలకు విడుదల చే యాలన్నారు. వివిధ ప్రతిపాదనలకు సంబంధించి జాయింట్ తనిఖీలు త్వరితగతిన నిర్వహించి తవ్వకాలు కొరకు మైనింగ్ ప్లాన్ పర్యావరణ అనుమతు లను జారీ చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవోలు శ్రీకర్ కే మాధవి, డి అఖిల, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి ఎల్ వంశీధర్ రెడ్డి రియాల్టీ ఇనస్పెక్టర్ టి సుజాత జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆ ర్డినేటర్ సువిజయ్, తదితరులు పాల్గొన్నారు .

## సాంస్కృతిక సంక్రాంతి సంబరాలు ముగింపు

- పురపాలక సంఘం ఆధ్వర్యంలో సంబరాలు
- విజేతలకు బహుమతులు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపాల్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ముంగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు.పురపాలక కార్యాలయం ఎదురుగా ఉన్న పాత పార్కు లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భం గా ప్రకాష్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు ఎం తో వైభవంగా నిర్వహించిన కమిషనర్ టివి రంగారావు మరియు మునిసిపల్ సిబ్బంది అందరిని అభినం దించారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కౌన్సిలర్‌లు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి
### ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం మరింత బలపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు.బుధవారం రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో రామచంద్రపురం పాన్ షాప్ అసోసియేషన్, వేమగిరి కోకోకోలా బాటిల్ యూనిట్ కంపెనీ సౌజన్యంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసంశెట్టి సత్యం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేసి, వారిని మరింత ప్రోత్సహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గంగరాజు, ప్రధానోపాధ్యా యులు వీర రాఘవరెడ్డి, పిడి జంపని రఘురాం, పాన్ షాప్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పడాల సూరిబాబు,సిరిగినేడి దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు లావణ్య,అనుపమ, గణేశ్వరి, రోషిని తదితరులు వ్యవహరించారు. అలాగే ఈ బహుమతి ప్రధానోత్సవం కార్యక్ర మంలో కంచుమర్తి బాబురావు, విశ్రాంత ఉపాధ్యాయులు సలాది వెంకప్ప నాయుడు,పిడి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోడి కత్తుల తయారీదారుడిపై పెద్దాపురం డి.ఎస్.పి కోరడా



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరి రాజు అన్నారు.జిల్లాలోని కోడి కత్తుల తయారీదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు అందించిన సమాచారం మేరకు ఏలేశ్వరం ఎస్సై ఎన్.రామలింగేశ్వరరావు,పోలీస్ బృందం స్థానిక దిబ్బలపాలెం కాలేజీ రోడ్లో కత్తుల తయారీ స్థావరంపై దాడి చేసి ఎదురాడ మల్లేశ్వరరావును అదుపులోకి తీసుకుని 160 కోడి కత్తులను బుధవారం స్వాధీనం చేసుకున్నారు. దీనిలో భాగంగానే బుధవారం కోడి కత్తుల తయారీదారుడు మల్లేశ్వరరావు ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.ఇది ఒక హెచ్చరిక అన్నారు. ప్రతి ఒక్కరూ కోడిపందాలు,జూదం వంటి వాటికీ దూరంగా ఉండాలని కుటుంబ సభ్యులతో సంక్రాంతి జరుపుకోవాలని పెద్దాపురం డిఎస్పి అన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యతో పాటు క్రీడలు అత్యంత అవసరమని, క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా తెలిపారు. అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీల్లో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో సలీం బాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు, విద్యార్థులపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్కుమార్ ఈఏడాది నూతనంగా కోనసీమ 'క్రీడోత్సవం..ఆటలతో ఆరోగ్యం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. క్రీడాకారులను డీఈవో డాక్టర్ షేక్ సలీం బాషా, మండల ప్రత్యేకాధికారి, జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణలు పరిచయం చేసుకున్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం కె.సాయిరామ్ ఉన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
గురువారం 9/జనవరి/2025
www.viswamvoice.com





### రీజెన్సీ పరిశ్రమకు

# ప్రజలు సహకరిస్తే పరిశ్రమ పునరుద్ధరణ

## రీజెన్సీ వ్యవస్థాపక చైర్మన్ జి.ఎన్.నాయుడు



**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతం యానంలో ఉన్న రీజెన్సీ సెరామిక్స్ టైల్స్ పరిశ్రమ పునరుద్ధరణకు యానం ప్రజలు సహకరిస్తే పరిశ్రమ పునరుద్ధరణ సాధ్యపడుతుందని రెసిడెన్సి సంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.ఎన్ నాయుడు అన్నారు. రీజెన్సీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యానం ప్రజలతో సుమారు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని అన్నారు. ఏజెన్సీ అంటే యానం యానం అంటే రీజెన్సీ అనే అంతగా మమేకమయ్యామన్నారు. యానాంకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ఇప్పటికీ తమ సిద్ధంగా ఉన్నామని ప్రజలు అర్థం చేసుకొని రీజెన్సీ ముందుకు వెళ్లకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలను ఖండించాలన్నారు. రీజెన్సీ తిరిగి ప్రారంభమైతే వేలాది కుటుంబాలు ప్రజలకు అన్ని విధాల ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. పరిశ్రమను ముందుకు నడిపించడానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి స్వయంగా భరోసా ఇచ్చారని అన్నారు. సీఎం హామీతో కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టి ఉత్పత్తికి సన్నాహాలు చేశామని, రీజెన్సీ పరంగా ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా బకాయిలు లేవని తెలిపారు. రీజెన్సీ టైల్స్ ఉత్పత్తి కోసం సహజవాయువు సరఫరా కోసం కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం ఎదురు చూస్తున్నామని, దీనికోసం సీఎం రంగస్వామి ప్రభుత్వపరంగా కేంద్రానికి నివేదిక పంపాలని వివరించారు. కేంద్రంపై మరింత ఉత్తిరించేందుకు అందరూ సహకరించాలని, ఏజెన్సీ రాకతో యానం వచ్చే రోజుల్లో అన్ని రంగాల్లో మరింత ప్రగతి బాట పట్టగలదని అన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి పారిశ్రామిక అభివృద్ధికి అంతు పాటు పడుతున్నారని, అదే బాటలో పుదుచ్చేరి ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రజా ఉత్సవాల్లో కొందరు నాయకులు రీజెన్సీ సంస్థపై చేసిన అభియోగాలు అర్థరహితమని అన్నారు. సహజవాయువు సరఫరా అంశం కొలిక్కి వస్తే రీజెన్సీ పునరుద్ధరణకు మార్గం సుగమం కాగలదని, సానుకూలంగా అందరూ రీజెన్సీకి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ గౌరవ కార్యదర్శి విష్ణువర్ధన రావు పాల్గొన్నారు.

## ప్రధాని విశాఖసభ జనసమీకరణ పరిశీలకులుగా సత్యప్రభ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విశాఖపట్నంలో ఈరోజు బుధవారం నిర్వహిస్తునున్న భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకురాలిగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. పైరభుత్వ ప్రతినిధిగా పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు హోదాలో ఎమ్మెల్యే సత్య ప్రభ నక్కపల్లిలోని ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ నియోజకవర్గం నుంచి జన సమీకరణ, ఇక్కడ నుంచి బస్సుల్లో జనం తరలింపు, సభకు హాజరయ్యే వీరికి ఆహార పానీయాల ఏర్పాటు, ఇతరత్రా సదుపాయాల పర్యవేక్షణ వంటి అవసరమైన పలు అంశాలపై కూటమి శ్రేణులకు సత్యప్రభ దిశానిర్దేశం చేసారు. అనంతరం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో విశాఖ సభకు తరలి వెళ్తున్న బస్సులు, ఇతర వాహనాలకు



ఎమ్మెల్యే సత్యప్రభ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ రేషన్ డీలర్లు

## కాకినాడ ఆర్డిఓకు వినతి

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్లరేవు మండల పరిధిలోని తాత్కాలిక పద్ధతిలో రేషన్ డీలర్లు గా ఉన్న తమకు న్యాయం చేయాలని పలువురు మండల పరిధిలోని రేషన్ డీలర్లు ఆర్డిఓను కోరారు. మండలంలోని చొల్లంగి, తాళ్లరేవు, కోరంగి , పటవలగ్రామాలకు చెందిన డీలర్లు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు, వైదాడిశ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో రేషన్ షాపులు కోసం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో తమను తాత్కాలిక డీలర్లుగా అప్పటి ఆర్డీవో నియమించారని అన్నారు. అప్పుడు నుంచి పర్మినెంట్ డీలర్లుగా నియమించాలని కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నామని తెలిపారు. అయితే తాము నిర్వహిస్తున్న షాపులకు నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల, వీటికి రిజర్వేషన్ల ద్వారా కేటాయింపులు చేయడం వల్ల తాము అన్యాయానికి గురవుతున్నామని తెలిపారు. ప్రస్తుతం నిర్ణయంతో తమ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. హాయ్ రేషన్ షాపులకు పర్మినెంట్ డైలాగులుగా తమను నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను కోరారు. ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన వారిలో అరిగెల మాధవి, భజన నవ్య, రచ్చ రాజశేఖర్, మేడిశెట్టి లోవరాజు, సంగాడి లక్ష్మి పూర్ణిమ, మేడిశెట్టి నాగ వెంకటలక్ష్మి ఉన్నారు.

### ఆక్వా రైతులకు

## సాగుపై అవగాహన కార్యక్రమం

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** చొల్లంగి పంచాయతీ కార్యాలయం వద్ద ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు రొయ్యల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సైంటిస్ట్ కాకినాడ కేంద్ర ఇన్చార్జి డాక్టర్ మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆక్వాకల్చర్ లో ఫీడ్ మినరల్స్ ప్రోబయోటిక్స్ను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సీనియర్ సైంటిస్ట్ కే శ్యామల, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ ఎం ఉషారాణి, స్థానిక మండల పరిధిలోని ఆక్వా రైతులు టెక్నీషియన్లు పాల్గొన్నారు.

### మత్స్యకార సంఘాల వివాదాన్ని

## అధికారులు శాంతియుతంగా పరిష్కరించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ధవలేశ్వరం కాటన్ బ్యారే జ్ వద్ద బొబ్బర్లంక మ త్స్యకార సంఘం ధవలేశ్వరం మత్స్య కార సంఘాల మధ్య నెలకొన్న వివాదం పై నది సంరక్షణ మరియు కోనసీమ తూర్పుగోదా వరి మత్స్యశాఖ అధికా రులు సమన్వయంతో పరిష్కరించేందుకు శాంతియుత ఆమోద యోగ్యమైన పరిష్కార దిశగా చర్యలు చేపట్టా లని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి ఆదేశించారు. బుధవారం మత్స్య శాఖ అధికారులు నదీ సంరక్షణ అధికారులు పోలీసు అధికారులు ఇరువురి మత్స్యకార సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రొయ్య పిల్లల సేకరణ సరిహద్దు వివాదానికి గల పూర్వాపరాలపై సమీ క్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా ధవలేశ్వరం బొబ్బర్లంక మత్స్యకార సంఘాల వారు మత్స్య కార సంఘాలుగా నమోదు చేసుకోవాలని అందుకు మత్స్యశాఖ అధికారులు అన్ని విధాల సహకరిస్తార న్నారు. ఈ కార్య క్రమంలో నదీ సంరక్షణ అధికారి ఆర్ కాశీ విశ్వేశ్వర రావు, తూర్పుగోదావరి జిల్లా మత్స్య శాఖ అధికారి వి కృష్ణారావు, కోనసీమ జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాస రావు ఎఫ్ డి వో లు డేవిడ్ రాజు మత్స్యకార సంఘాల ప్రతినిధులు జల్లి కామేశ్వరరావు, ఇమ్మానుయేల్ పోలీస్ అధికారులు టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టెలీకాం సమస్యలన్నీ పరిష్కరించాలి

## - జిల్లా సలహా మండలి సభలో సభ్యుడు మేకల కృష్ణ డిమాండ్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా టెలికాం సమస్యలు అన్నింటినీ భేషరతుగా తక్షణమే పరిష్కారించాలని జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ కోరారు. అంతే కాకుండా పలు సమస్యలపై ఆయన గళమెత్తారు. భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ – రాజమహేంద్రవరం బిజినెస్ ఏరియా (అమలాపురం, రాజమహేంద్రవరం, రంపచోడవరం, కాకినాడ డివిజన్ల) టెలీ కమ్యూనికేషన్స్ సలహా మండలి త్రైమాసిక సమావేశాన్ని జిల్లా కేంద్రం కాకినాడలోని డివిజన్ టెలికాం సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా టెలి కమ్యూనికేషన్స్ సలహా మండలి అధ్యక్షుడు, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ హాజరు కాకపోవడంతో ఆయన స్థానంలో జిల్లా టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ పలివెల రాజు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా టెలి కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులుగా తమను నియమించి నందుకు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాసుకు మిగతా సభ్యులు తొలుత ధన్యవాదాల తీర్మానం చేసారు. అనంతరం జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ సంస్థ సంస్థాగత సమస్యలు, బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమస్యలు, పరిష్కార మార్గాలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా టెలి కమ్యూనికేషన్స్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు మేకల కృష్ణ మాట్లాడుతూ మెట్టప్రాంత ప్రత్తిపాడు నియోజకవర్గ ఉప ప్రణాళికా గిరిజన ప్రాంత ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల పరిధిలోని బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగు పరచాలని కోరారు. అదేవిధంగా పవిత్ర పుణ్య క్షేత్రమైన అన్నవరం టెలికం ఎక్స్చేంజ్ పరిధిలోని వీర వెంకట




సత్యనారాయణ స్వామి దేవస్థానానికి విదేశీ, స్వదేశీ భక్తులు వస్తుంటారని, వారిలో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు సిగ్నల్ సక్రమంగా లేకపోవడం వల్ల పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, దీనిని అధిగమించేందుకు సిగ్నలింగ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగు పరచాలని కృష్ణ కోరారు. అదేవిధంగా ఎక్కువ ప్రాంతాల్లోని టెలిఫోన్ ఎక్స్చేంజీలను ఎత్తి వేయడంతో వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కొత్త వినియోగదారులకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించాలని మేకల కృష్ణ కోరారు. ఈ సమావేశంలో జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ అడ్వైజరి కమిటీ సభ్యులు గట్టి వెంకటేశ్వరరావుటరవిఊ, ఎం.ఎస్.ఆర్.వి. సత్యనారాయణ, దొడ్డి దుర్గాప్రసాద్, అలుసూరి వరప్రసాద్, గేదేల వెంకట్రావు, కాకినాడ డిప్యూటీ మేనేజర్ డి.సయ్యద్ నాయక్, రాజమండ్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ వడ్డే రాజశేఖర్, ఆర్.ఎం.వై. తమలపాకుల నాగరాజు, అమలాపురం, రాజమహేంద్రవరం, కాకినాడ శాఖల బిఎస్ఎన్ఎల్. ఉద్యోగులు పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యుత్ సరఫరా

## నిరంతరాయంగా జరిగేందుకు వీలుగా చర్యలు

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్ సరఫరాలో లోవోల్టేజ్ సమస్యను అధిగమించి నాణ్యమైన విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధ వారం అయినవిల్లి విద్యుత్ ఉపకేంద్రం వరకు 64 టవర్లు ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణకై భూ యజమానులతో సమావేశం నిర్వహించి భూముల విలువలపై సమీక్షించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో నిర్మిస్తున్న 400 కె.వి విద్యుత్ ఉప కేంద్రం నిర్వహణకు గాను, వి ద్యుత్తు లైనుకు సంబంధించి 64 విద్యుత్ టవర్లు నెలకొ ల్పేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. టవర్లు ఏర్పాటుకు సంబంధించి ఎన్ని సెంట్లు మేర భూమి అవసరం అవుతుందో ఆ మేరకు సెంటుకు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా గరిష్టంగా భూ విలువలు పెంచి రూ 55 వేలు చొప్పున చెల్లించడం జరుగు తుందన్నారు. ఒక్కొక్క టవర్ ఏర్పాటుకు సుమారుగా రెండు లక్షలు చొప్పున ఖర్చు అవుతుందని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాతి, కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్, ట్రాన్స్కో (ఆపరేషన్) సూపరింటెండ్ ఇంజనీర్ శివరామ కృష్ణ, డి ఈ పుల్లయ్య, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ మల్లికార్జునరావు సహా ఇంజనీర్లు అనిల్ రవికు మార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రత్తిపాడు సిఐ బి.ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్ఐ ఎస్ లక్ష్మీకాంతం నేతృత్వంలో నిర్వహించిన గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ముఖ్య అతిథిలుగా హాజరై పోటీలను ప్రారంభించారు. పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడా పోటీలను ఏర్పాటుచేసిన సిఐఓ బిఎస్ అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతంలని అభినందించారు.ఎమ్మెల్యే శ వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో పోలీసు వారి ఏర్పాటుచేసిన సాంప్రదాయక క్రీడలు జరిపించినందుకు ప్రత్తిపాడు సీఐ,ఎస్ఐలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ అభినందించారు. క్రీడా పోటీలకు ఓటమి ఉండదని ఒకసారి విజయం సాధించడం మరో సారి అపజయం పొందడం పరిపాటి అని అది నిజ జీవితంలో కూడా వర్తిస్తుందని ఓటమి చెందినా మరో సారి మళ్లీ విజయంతో ముందుకు సాగుతామని అన్నారు.ప్రతి ఒక్కరు గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సంక్రాంతి సందర్భంలో జూదాలు,కోడి పందాలు ప్రోత్సహించకుండా ఇంతటి చక్కటి వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు.ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా



యువత అందరూ గ్రామీణ సాంప్రదాయ క్రీడల్లో పాల్గొనాలని పేకాట, గుండాట,కోడిపందాలు వంటి జూదానికి దూరంగా ఉండాలని, ఈ కబడ్డి ఆటకి 7 టీమ్స్ ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడు 2 టీంలు, రాచ పల్లి, ధర్మవరం, ఏలూరు, గజ్జనపూడి, టి. రాయవరం నుండి పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా శివ,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,మాజీ ఎంపీటీసీ మైరాల కనకారావు, మండల నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు,పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** పోటీ పరీక్షలలో విజేతలుగా నిలవాలంటే విషయ పరిజ్ఞానంతో పాటు ఒత్తిడిని అధిగమించే సత్తా ఉండాలని ఎన్నారై అకాడమీ సిఇఒ వి.తులసీరామ్ అన్నారు. స్థానిక గిరజాల కృష్ణప్రసాద్ కల్యాణ మండపంలో రాజమహేంద్ర వరం ఎన్ఆర్ఐ అకాడమీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలు నిర్వమించరాఉ. జెఇఇ (ఐఐటి), ఎన్ఇఇటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అకాడమీకి చెందిన సీనియర్ అధ్యాపకులు, రాష్ట్రస్థాయి జోనల్ ప్రిన్సి పల్ పాల్గొని, పరీక్షా విధానం, నెగిటివ్ మార్కులు, జాతీయస్థాయి ర్యాంకింగ్, సీట్లు కేటాయించే విధానం తదితర విషయాలను వివరించారు.



## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయినింగ్ ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ , లెప్రసి వ్యాధి ఉన్నవారిని ముందస్తుగా గుర్తించడం, కమ్యూనిటీ లో వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు సమర్ధవంతంగా చేపట్టడం జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందు కోసం 20-01-2025 నుండి 02-02-202 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సమన్వయ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందు కోసం క్షేత్ర స్థాయిలో 1310 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఒక ఆశా, ఒక పురుష వాలంటీర్ కలిగిన బృందాలతో 6,41,680 గృహాల సందర్శన చేయనున్నట్లు జెసి చిన్న రాముడు పేర్కొన్నారు. కమ్యూనిటీ లేప్రసి వ్యాప్తిని అరికట్టడానికి , వ్యాధి ఉన్నవారిని గుర్తించడం మరియు వాటిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.



## రైతులకు నాణ్యమైన పురుగుల మందులు అందించాలి:మాధవరావు

### - రైతులు అంతర్ పంటలపై దృష్టి పెట్టాలి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు వరితో పాటు అంతర్ పంటలపై దృష్టి సారించాలని, పురుగుల మందుల దుకాణాల్లో నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి కాకి మాధవరావు అన్నారు. బుధవారం కోరుకొండ ఎరువుల దుకాణాలలో పురుగు మందుల నాణ్యత ప్రమా ణాలను పరిశీలించి, శాంపిల్స్ ని పరీక్షాకేంద్రానికి పంపిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి కాకి మాధవరావు, ఏపీ గోదార జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత రబీ సీజన్లో సకాలంలో నారుమళ్ళ నాటుకొని, నాట్లు వేసినట్లయితే మార్చిలోగా పూర్తిస్థాయిలో కోతకు వచ్చి, మంచి దిగుబడి వస్తుందని, ఆలస్యమైతే అధిక వేడి వల్ల గింజ ఇరిగి, దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు ఒక పంట వరి, రెండవ పంటగా మొక్క జొన్న, సజ్జ, రాగులు, అపరాలు, కూరగాయలు వంటివి పండిస్తే, తక్కువ పెట్టుబడితో రోజువారి ఆదాయం పెరగడంతో పాటు వరికి అధిక రేటు వస్తుందన్నారు.రైతులు యూరియా తక్కువ ధరకు లభిస్తుందని ఎక్కువగా వాడుతున్నారని, తద్వారా నేల చౌడువారుతుందని, యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు నత్రజని, డిఎపి, పొటాస్ వాడినట్లయితే మంచి దిగుబడితో పాటు నేల సారవంతంగా మారుతుందన్నారు. వరినట్లు సమయంలో ఒక ఎకరాకు 25 కేజీల యూరియా, 50 కేజీల డిఏపి,15 కేజీల పొటాస్ వేసుకున్నట్ల యితే పంట ఆరోగ్యంగా ఉండి దిగుబడి ఎక్కువగా ఉంటుందని, రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు.

రైతులు తమ పొలాల్లో పశువుల పెంటతో పాటు సేంద్రియ ఎరువులు వాడు కున్నట్లయితే పంట మంచి దిగుబడి వస్తుందన్నారు.

అదేవిధంగా రైతులు పకృతి వ్యవసాయంపై దృష్టి సారించినట్లయితే తక్కువ పెట్టుబడితే ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మల్లికార్జునరావు, వ్యవ సాయశాఖ అధికారిణి గౌరీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో ప్రతి సమస్యకు పరిష్కారం

### - తాసిల్దార్ సుస్వాగతం

**- నేటితో ముగిసిన రెవెన్యూ సదస్సులు.**




కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రైతులు పొలాలకు సంబంధించి రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. బుధవారం గాడాల సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల పలుసమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని సుస్వాగతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీ భూమి- మీ హక్కు భరోసాతో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టాన్ని రద్దుచేసి, మీ భూములకు రక్షణ కల్పించిందన్నారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుండి ఎక్కువగా తమ భూములలో హెచ్చు, తగ్గుల సమస్యలు వస్తున్నాయని, ఇరు వర్గాల రైతును కూర్చొపెట్టి సామరస్యంగా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. పేరు మార్పులు, సరిహద్దులు, పొలాలలోకి వెళ్లే దారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, అడ్డాల శివ సూర్య చక్రవర్తి, గాదంశెట్టి వెంకన్న,వీఆర్వో అర్జున్, అప్పారావు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోగి మంటలు వెలికించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన కంబాల


### -సంక్రాతి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్








**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గోకవరం సీఎండీ ప్రాంగణం వద్ద బీజేపీ కార్యా లయం ఆవరణలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ నాయ కులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. బుధవారం సాం ప్రదాయ పూర్వకంగా పంచెకట్టుతో సతీస మేతంగా కంబాల వేకువజామునే భోగి మంటలు వెలగించి, సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. బోగి మంటలు, గంగిరె ద్దులకు సారేను సమర్పించడం, హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, భోగి పళ్ళు, ధన్యగారాలు, గడ్డివాములు, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు, బొమ్మల కొలువులు, ఆటల పోటీలు, సంక్రాంతి నృత్యాలతో సంబరాలు కనుల పండుగా నిర్వహించారు. చక్కటి పల్లె టూరు వాతావరణం ఉట్టిపడేలా ఆ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ సంద ర్భంగా కంబాల మాట్లాడుతూ సంక్రాంతి ప్రజలం దరికీ జీవితాల్లో వెలుగు నింపాలని, ఎల్లప్పుడూ సుఖ, సంతో షాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగాపం డాలని, అన్నదాతలు, వ్యాపా రస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాలవారు ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాం క్షిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు కంబాల చేతుల మీదగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అ య్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాం బాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగ న్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు కోసం భూఆక్రమణకు బీభత్సం సృష్టిస్తున్నారు











### సత్తార్, పార్థు నాయుడు తీరు దారుణం - మా రిజిస్ట్రేషన్ పత్రాలే అసలైనవి అరుణ అండ్ శివ అసోసియేట్స్ పూతే శ్రీనివాసరావు స్పష్టం

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో తాము చట్ట ప్రకారం కొనుగోలు చేసిన స్థలంలో పనులు చేపడుతుంటే సత్తార్, పార్థు నాయుడు అనే వ్యక్తులు జనాల్ని తమపైకి రెచ్చగొట్టి బీభత్సం సృష్టిస్తున్నారని రాజమండ్రికి చెందిన అరుణ అండ్ శివ అసోసియేషన్ నిర్వాహకులు పూతే శ్రీనివాసరావు మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆవేదనవ్యక్తంచేశారు. తమ స్థలంలో సోమాలమ్మ అమ్మవారికి నివేదన చేస్తుంటే గ్రామస్తులమని కొందరు, జనసేన, వైసీపీ పార్టీ నాయకులమని ఇంకొందరు , ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తాలూకా అని మరికొందరు వచ్చి బీభత్సం సృష్టించి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన చెందారు. వారిలో సూరిబాబు, గోవింద్, నాగేశ్వరరావు, మహేష్ అనే వారు అక్కడి తమ వస్తువులను, పరికరాలను ధ్వంసం చేశారని తెలిపారు. పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశామని, రాజానగరం సిఐ వచ్చి తమ వద్ద ఉన్న ఆస్తి కొనుగోలు పత్రాలు పరిశీలించి సరైనవేనని సంతృప్తి చెందారని తెలిపారు. చక్రద్వారబంధంలోని సర్వే నెంబర్ 689,1బి,690,691 సర్వే నెంబర్లలో 5 ఎకరాల59 సెంట్ల స్థలాన్ని తాళ్ళరేవుకు చెందిన దాని యజమానులు కొమ్మిరెడ్డి వెంకట సత్యనారాయణ,కొమ్మిరెడ్డి శేషారత్నం, కొమ్మిరెడ్డి శ్రీరామమూర్తి నుంచి కొనుగోలు చేసి 27-12-2024 తేదీన అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని చెప్పారు. ఆ స్థలంలో ఇంకెవరూ కౌలుదారులు లేరని, కాని సత్తార్, పార్థు నాయుడు అసత్యాలు ప్రచారం చేస్తూ గ్రామస్తులను తమకు వ్యతిరేకంగా రెచ్చ గొడుతున్నారని ఆరోపించారు. అక్కడ ఉన్న 32 ఎకరాల భూమి చలపతి రావుగారి ఆరుగురు అన్నదమ్ములదని,అందులో చలపతిరావు వాటా సర్దుబాటు లో భాగంగా శ్రీరామమూర్తి వారసులకు అంటే మనుమలకు రావడంతో దానిని ఇప్పుడు తాము కొనుగోలు చేసినట్లు వివరించారు.శ్రీరామమూర్తి వాటా భూమి 1974లోనే విక్రయించారనేది వాస్తవమేనని అంగీకరించారు. అలా వారసత్వంగా వచ్చిన ఆస్తిని తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్, చేయించుకున్నామని వివరించారు. తమకు ఇంజక్షన్ ఆర్డర్ ఉందని చెప్పినా సత్తార్, పార్థు నాయుడు తదితరులు వినడం లేదని మండిపడ్డారు. ఈ వివాదంపై ఫిర్యాదు అందడంతో కాకినాడ నుంచి వచ్చిన రిజిస్ట్రేషన్ల డిఐజి కూడా తమ వద్ద ఉన్న ఆస్తి కొనుగోలు పత్రాలు పరిశీలించి అంతా బాగానే ఉందని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఇటీవల తమ స్థలంలో లక్ష్మీ నరసింహ స్వామి వ్రతం చేసుకుంటుంటే మళ్ళీ వచ్చి బీభత్సం సృష్టించారని ఆరోపించారు. 112కి ఫోన్ చేసి విషయం చెప్పామని తెలిపారు. తమ స్థలానికి ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు చేసిన రిజిస్ట్రేషన్ నకిలీ రిజిస్ట్రేషన్ అని తేలిందన్నారు. తమ నుంచి డబ్బు లాగడానికే వారంతా బీభత్సం చేస్తున్నారని శ్రీనివాసరావు ఆరోపించారు. గుడికి,బడికి డబ్బివ్వమంటే ఇస్తాముకాని ఇలా దందా చేసేవారికి ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. చట్టప్రకారం తాము కొనుగోలు చేసిన స్థలంలో బీభత్సం సృష్టిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు అభ్యర్థించారు.

## 14న తిరువాభరణ మహోత్సవం

- జక్కంపూడి స్వగృహం నందు ప్రత్యేక పూజలు
- అనంతరం అరిగెల బాబూ నివాసం నుండి ఊరేగింపు కార్యక్రమం
- వివరాలు వెల్లడించిన ధర్మశాస్తా ఆధ్యాత్మిక కేంద్రం ట్రస్టీలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గౌతమీ ఘాట్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి నగర ప్రముఖులు అరిగెల బాబూ నాగేంద్ర ప్రసాద్ నివాసం నుండి తిరువాభరణ మహోత్సవం ఊరేగింపు మకర సంక్రాంతి రోజున నిర్వహిస్తామని శ్రీ ధర్మశాస్తా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు జక్కంపూడి విజయ లక్ష్మి, ఆలయ ట్రస్టీలు చల్లా శంకర్రావు,పొలసాన పల్లి హనుమంతరావు,మంతెన కేశవరాజు తెలిపారు. అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2011మార్చి 20న అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభించామని, ప్రతిరోజు కేరళ సాంప్రదాయంలో పూజలు,ప్రతి ఏడాది తిరువాభరణ ఉత్సవం నిర్వహిస్తూ వస్తున్నా మన్నారు. ప్రతియేటా మాదిరిగా ఈ ఏడాది కూడా ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేశామని, దసరారోజున ప్రారం భమైన అన్నదానం విజయ వంతంగా నిర్వహిస్తున్నామని, అయ్యప్ప స్వాములు, భవాని భక్తులు,శివ భక్తులు వెరసి ఒక లక్ష 20 వేలమందికి ఈ ఏడాది భోజనం అందించినట్లు వివరించారు ఉదయం గణపతి పూజ మొదలు రాత్రి వరకూ అన్నిరకాల సేవలు స్వామివారికి కొనసాగుతున్నాయని తెలిపారు. తిరువాభరణ మహో త్సవా నికి ప్రతియేటా గరుడ పక్షులు వస్తున్నాయన్నారు. ఈనెల 14న మకర సంక్రాంతి రోజున తిరువాభరణ మహోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ముందుగా జక్కంపూడి రామ్మోహన రావు స్వగృహం నందు తిరువాభరణలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం గం.2.15 ని.లకు సీతంపేటలోని అరిగెల బాబూ నాగేంద్ర ప్రసాద్ నివాసం నుండి శ్రీ అయ్యప్ప స్వామి తిరువాభరణాలను, అమ్మ వారి ఆభరణాలను,కేరళ చెండై వాయిద్యములు కోలాటములు,డోలు సన్నాయి,మేళ తాళములు కేరళ సాంప్రదాయ నృత్యాలతో అశేష భక్త జనులు మరియు మాలధారులైన స్వాములతో ఊరేగింపుగా బయలుదేరి సీతంపేట,ఇన్కమ్ టాక్స్ ఆఫీస్,జక్కంపూడి చౌక్ (కంబాల చెరువు), దేవిచౌక్,లక్ష్మీవారపు పేట,కోటగుమ్మం మెయిన్ రోడ్,డీలక్స్ సెంటర్, టి.నగర్ విశ్వేశ్వర స్వామి గుడి మీదుగా శ్రీఅయ్యప్ప స్వామి ఆలయమునకు చేరుతుందన్నారు. సాయంత్రం 6:15 నిమిషాలకు తిరువాభరణములు స్వామికి అలంకరిస్తారని, అనంతరం 6-45 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారి మకరజ్యోతి దర్శనం ఉంటుందని తెలిపారు. రాత్రి 10 గంటలకు పవళింపు సేవ,ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. కావున గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు, భక్తులు విచ్చేసి ఈ కార్యక్రమములో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆలయ ట్రస్టీలు యిమ్మంది మోహన రావు, దవులూరి రామకృష్ణ, గాదె చలపతి గురుస్వామి,బళ్ల సత్య నారాయణ, వాటర్ వర్క్స్ మూర్తి,మన్నె సుబ్బారావు ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, అరిగెల బాబు నాగేంద్ర ప్రసాద్,పిచ్చుక సత్యనా రాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు

### అందుబాటులో యూరియా
### వ్యవసాయ అధికారి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి వివరించారు మండలంలో సుమారు 16,000 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పొగాకు, అరటి, కూరగాయలు ఇతర పంటలు సాగు చేయబడుతుంది . ఈ రబి సీజన్లో అంటే ఈ మార్చి నెలాఖరి వరకు వీటికి సుమారు 4150 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటికే 2800 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని వాటిలో 2,650 మెట్రిక్ టన్నులు రైతులు తీసుకోగా ఇంకను 150 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని వివరించారు. పంటలకు మూడు నుంచి నాలుగు దఫలుగా యూరియా వేయడం జరుగుతుందని ఎప్పుడైతే యూరియా దొరకడం లేదు అని వదంతులు రావడంతో పంటకు ఆ సీజన్ కి సరిపడా యూరియా ఒకేసారి కొనుగోలు చేయడంతో కృత్రిమ కొరత ఏర్పడుతుందనిఆ విధంగా ఎవరు యూరియా ఒకేసారి కొనుగోలు చేయవద్దని మరో మూడు నాలుగు రోజుల్లో సుమారు 300 నుంచి 400 మెట్రిక్ టన్నులు కూడా మండలానికి వస్తుందని వివరించారు.

## నిరంతరం నేర్చుకునేది వైద్యం మాత్రమే

### - డాక్టర్ ఎమ్వీఆర్ మూర్తి

**ద్రాక్షారామం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు నిరంతరం నూతన వైద్య విదానాల గురించి నేర్చుకోవాలని రాజమండ్రి విశ్రాంత మున్సిపల్ ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ ఎమ్వీఆర్ మూర్తి అన్నారు. బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం, కె గంగవరం మండలాల ఆధ్వర్యంలో ద్రాక్షారామము మార్కెట్ యార్డు ఆవరణలో మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న డాక్టర్ ఎమ్వీఆర్ మూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలకు నూతన వైద్య విదానాలపై అవగాహన అవసరమని అన్నారు. ఈనెల 12వ తేదీన డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు ను స్మరించుకుంటూ ఆయనను ఆదర్శంగా తీసుకుని వైద్య సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు, రాష్ట్ర మీడియా కన్వీనర్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రామకృష్ణ, కార్యదర్శి పున్నం రాము,జేవీవీ సూర్యనారాయణ, వినాయక కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిధులను. సభ్యులు ఘనంగా సత్కరించారు. మండల కోశాధికారి గుబ్బల సత్యనారాయణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.





## ఈ నెల10న వెంకటేశ్వర స్వామి
# ఆలయంలో ప్రత్యేక పూజలు

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఈ నెల 10న రాజవొమ్మంగి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుండి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6:30 కు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని అలానే 9:30 కు లక్ష తులసి దళాలతో స్వామి వారికి పూజ చేయడం జరుగు తుందని తెలిపారు.భక్తులు ఆలయ అభివృద్ధికిరూ 200 చెల్లించి తులసి దళాలతో స్వామివారికి పూజ చేయించుకోవచ్చన్నారు. సాయంత్రం 6 గంటల నుండి పలు అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులుతెలిపారు. భక్తులు యావన్మంది పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.



# మన్యంలో వణికిస్తున్న చలి

**కురుపాం, విశ్వం వాయిస్ న్యూస్ :** కురుపాం మన్యంలో చలితీవ్రత పెరుగుతోంది. రోజురోజుకూ రాత్రిపూట ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. రాత్రివేళల్లో 13 నుంచి 16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల వరకు రోడ్లపై మంచుదుప్పటి వీడటం లేదు. చలి తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. తీసుకునే ఆహారం నుంచి ధరించే దుస్తుల వరకు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. చలిలో తిరగడం వల్ల న్యూమోనియాతోపాటు వ్యాధులు, అలర్జీ వంటివి వచ్చే అవకాశం ఉందని, ఆస్తమా వ్యాధిగ్రస్తులు మరింత జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. చల్లగాలిలో ఉదయపు నడకకు వెళ్తే ఆస్తమా ఉన్నవారు శ్వాస సరిగ్గా తీసుకోవడం కష్టమంటున్నారు. మంచు ప్రభావం తగ్గిన తరువాత వెళ్లడం మంచిదని సూచిస్తున్నారు.





## విద్యుత్ చార్జీల పెంపును
# విరమించుకోవాలి : సిపిఎం






**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** జనవరిరాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీల పేరుతో 16000 కోట్లు రూపాయలు బారాలు వేయాలని సిద్ధపడింది. 2025 –26 సంవత్సరానికి సంబంధించి విద్యుత్ టార్ఫులను పెంచే ఆలోచన చేసే విద్యుత్ చార్జీలను పెంచాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు సర్క్యులర్ ఇచ్చిన నేపథ్యంలో మెసేజ్ చార్జర్ పంపుతాలను విరమించు కోవాలని, గతం విద్యుత్ తారీప్ లానే కొనసాగించాలని, లోపాయికారంగా అదానీతో 1750 కోట్లు కమిషన్ తీసుకొని సోలార్ విద్యుత్ ఒప్పందాలను కుదుర్చుకున్న దాని రద్దు చేయాలని, విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాలు కాపాడాలని, చింతూరు మండలంలో విద్యుత్తు లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చింతూరు విద్యుత్ ఏ డి ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, కార్యదర్శివర్గ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గత ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచిందని, నేను అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆ హామీని తుంగలో తొక్కి విద్యుత్ చార్జీలు పెంపుదలకు సిద్ధమైందని అన్నారు. 2022 23 సంవత్సరానికి సంబంధించి వాడిన విద్యుత్ కి 16 వేల కోట్లు అదనంగా వినియోగదారుల నుండి వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. 2024 –25 సంవత్సరానికి 5900 కోట్లు విద్యుత్ పంపిణీ సంస్థకి లోటు రావడంతో ఆ లోటును వినియోదారుల నుండి వసూలు చేయాలని పంపిణీ సంస్థలకు ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుదలపై రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న నిరసనను వ్యతిరేకతను పరిగ నంలో తీసుకొని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించి విద్యుత్ వినియోగదారులకు న్యాయం జరిగే విధంగా నిర్ణయాలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం 1750 కోట్లు కమిషన్ తీసుకొని ఆదానికి సోలార్ విద్యుత్ సంబంధించి లోపాయికారి ఒప్పందాలని చేసుకున్నదని దీనిమీద విచారణ చేయకుండా ఈ ప్రభుత్వం కూడా అదానికి విద్యుత్ని కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. విద్యుత్ పంపిణీ సంస్థలకి ప్రభుత్వం చెల్లించాల్సిన 43 వేల కోట్లు చెల్లించి విద్యుత్ సంస్థలకు న్యాయం చేయాలని, విద్యుత్ చార్జీల పెంపుదలను విరమించుకొని విద్యుత్ వినియోగదారులపై వేసే భారాలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఆలోచనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. చింతూరు మండలంలో ఉన్న బలిమెల, చుక్కలపాడు, కొత్తూరు, చిన్న ఏడురాలపల్లి, పవర్ లంక గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అనంతరం ఏడిఈ రిప్రజెంటేషన్ అందించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, పోడియం లక్ష్మణ్, కల్మల మల్లేష్, కారం సుబ్బారావు, చింతా రాంబాబు, సవలం కన్నయ్య, ముట్టం రాజయ్య, మొర్రం పెదగయ్య, సోడి లెనిన్, పల్లపు పెదరాములు, తెపల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# వలస ఆదివాసి గ్రామాలకు విద్యుత్, రహదారి సౌకర్యాలను కల్పించాలి

## గిరిజన సంఘం డిమాండ్

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఐటిడిఏ పరిధిలో వలస ఆదివాసి గ్రామాల ప్రజానీకానికి రోడ్లు కరెంటు సౌకర్యం కనీస అవసరాలు తీర్చుకునేందుకు ఆదివాసి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే మౌలిక సౌకర్యాలు కల్పించాలని చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ గారికి గిరిజన సంఘం నాయకులు వలస ఆదివాసి ప్రజానీకం వినతి పత్రాన్ని అందించడం జరిగినదిబుధవారం నాడు గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న 21 వలస ఆదివాసి గ్రామ పెద్దలు గిరిజన సంఘం నాయకులు వలస ఆదివాసి గ్రామాల అభివృద్ధికి కనీస అవసరాలు అయినా విద్యుత్, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ గారికి గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ముట్టం రాజయ్య, గ్రామ పెద్దలు మడివి దీపక్, కూంజ జోగారావు, లక్ష్మణరావు గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందించడం జరిగినది అనంతరం గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామలు. వలస ఆదివాసి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయని ఎన్నికల సందర్భంలో మాత్రమే అభివృద్ధి పేరుతో ప్రకటనలు హామీలకు పరిమితం అవుతున్నారని నేటికీ అనేక గ్రామాలలో కరెంటు సౌకర్యం రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామాలలో ఉన్న రహదారులు గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా ప్రజలకు అసౌకర్యంగా ఉన్నాయని తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొని ప్రజలు తమ అవసరాలను తీర్చుకునే దుస్థితి ఉన్నది అని వలస ఆదివాసి గ్రామాలలో 40 ఏళ్లు పైబడి జీవిస్తున్న వలస ఆదివాసీలపై వారికి కనీస హక్కులు కానీ సౌకర్యాలు గాని కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శించాయని నేటికీ గ్రామాలలో పాఠశాల నిర్వహణ అంగన్వాడీ నిర్వహణ ఆర కొరగానే ఉన్నాయని ఉన్న భవనాలు లేక షెడ్లలో పాకలలో లో నిర్వహణ చేస్తున్న పరిస్థితి అని ప్రభుత్వం ప్రజానీకానికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని అన్నారు రోడ్లు కరెంటు సౌకర్యం మంచినీటి సౌకర్యం సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు,వలస ఆదివాసి గ్రామాలలో ప్రజానీకానికి నిర్దిష్టమైనటువంటి కుల నిర్ధారణ చేసి ఎస్టి కుల సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,



ప్రభుత్వ సంక్షేమ అర్హతల లో కుల నిర్ధారణను గుర్తించడం వల్ల వలస ఆదివాసి ప్రాంత ప్రజలు ప్రభుత్వ పెన్షన్ ఇతర సౌకర్యాలకు కూడా నోచుకోవడం లేదని సమస్యను పరిష్కారం, చేసి వలస ఆదివాసి ప్రజానీకానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పోడియం లక్ష్మణ్ ,సోడ్ లెనిన్,కూర భీమయ్య,రవ్వ జోగారావు, కారం సుబ్బారావు, మనోజ్, మూర్రం, పీడగయ్య, శవలం పంతులు,మడివి ఐతమ్మ, కుంజ రమణి, తదితరులు పాల్గొన్నారు,

### విజయవాడ బస్ సర్వీసును పునరుద్ధించాలని ఏపీఎస్ఆర్టీసీ వారికి రెండు మండలాల ప్రజల విన్నపం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, వి ఆర్ పురం మండలం కలుపుతూ విజయవాడ బస్సు సర్వీసును పునరుద్ధించాలని ఏపీఎస్ఆర్టీసీ వారికి రెండు మండల ప్రజలు వారి విన్నపాన్ని విన్నవించుకున్నారు.లోని ప్రతిరోజు విజయవాడ వెళ్లే ప్రయాణికులు చాలామంది విజయవాడ బస్సు సర్వీస్ లేక భద్రాచలం వరకు వెళ్లి ఇబ్బందులు పడుకుంటూ అక్కడనుండి విజయవాడ వెళ్ళవలసి వచ్చిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ఇబ్బందిని వెంటనే ఏపీఎస్ఆర్టీసీ వారు గుర్తించి విజయవాడ బస్ సర్వీస్ ని రెండు మండలాలు కలుపుతూ పునరుద్ధించాలని రెండు మండలాల ప్రజలు ఏపీఎస్ఆర్టీసీ వారికి విన్నవించుకున్నారు.

# ఎఒబిలో పోలీసుల అలర్ట్

## అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్తున్న ప్రత్యేక బలగాలు



**సీలేరు, విశ్వం వాయిస్ న్యూస్:** చతీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మందు పాత్ర పేల్చడంతో 9 మంది జవాన్లు మృతి చెందిన నేపథ్యంలో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో పోలీసులు అలర్ట్ అయ్యారు. సరిహద్దు అటవీ ప్రాంతంలో ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. అణువణువూ గాలిస్తున్నారు. మావోయిస్టుల కదిలికలపై నిఘా పెట్టారు. మావోయిస్టుల నుంచి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా పోలీసులు ఏఓబిని జల్లెడ పడుతున్నారు. కొన్నాళ్లుగా చతీస్‌ఘడ్ సరిహద్దుల్లో వేల సంఖ్యలో కేంద్ర పోలీసు బలగాలను మోహరించి మావోయిస్టులను పెద్ద మొత్తంలో హతమార్చిన విషయం విధితమే. 2024లో సుమారు వందమందికి పైగా మావోయిస్టులను హతమార్చి పోలీసులు పైచేయి సాధించారు. దీంతో మావోయిస్టులకు కోలుకోవాలని దెబ్బ తగిలింది. దీంతో మావోయిస్టులు పోలీసులను ఎదురు దెబ్బతీయడానికి వ్యూహ రచనలు చేసి బీజాపూర్ జిల్లా కుత్ర అటవీ ప్రాంతంలో పోలీస్ బలగాలు వెళ్తున్న వాహనమే లక్ష్యంగా శక్తివంతమైన మందు పాత్రను పేల్చి పోలీసులను హతమార్చారు. ఈ ఘటనతో సరిహద్దు పోలీసులు ఉలిక్కిపడ్డారు. మావోయిస్టుల నుంచి ఎటువంటి సంఘటనలు ఎదురు కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో వచ్చే పోయే వాహనాలను ఒరిస్సా పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సరిహద్దు గిరిజన గ్రామాల్లో పోలీసులు మకాం వేసి మావోయిస్టుల ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు. మావోయిస్టు సానుభూతిపరులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిఘా పెట్టారు. సరిహద్దు అవుట్ పోస్టులలో అదనపు బలగాలు మొహరించి భద్రత మరింత కట్టు దిట్టం చేశారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో మంగళవారం అధిక సంఖ్యలో పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపడుతుండడంతో ఏం జరుగుతుందో తెలియక గిరిజనులు భయాందోళనకు గురయ్యారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని గిరిజనులు భయపడుతున్నారు.

## ప్రాధాన్యత గ్రామాలకు
# వెంటనే ప్యాకేజీ ఇప్పించండి

**ఆర్ అండ్ ఆర్ అధికారికి సిపిఎం ప్రజాప్రతినిధుల వినతి**

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏటా మునుగుతూ ఇబ్బంది పడుతున్న ముంపు గ్రామాలలో కొన్నింటిని గుర్తించడం జరిగిందని, ఆ ప్రాధాన్యత గ్రామాలకు వెంటనే ప్యాకేజీ ఇప్పించాలని సిపిఎం ప్రజాప్రతినిధులు, నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో ఆర్ అండ్ ఆర్ అధికారిని సిపిఎం ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా ప్యాకేజీ పెంచి ఇచ్చి నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి నిర్వాసితుడికీ రూ.10 లక్షలు నష్ట పరిహారం అందించాలని కోరారు.స్థానిక సమస్యలపై వినతి అనంతరం ఐటిడిఎ ఏపిఓని కలిసి స్థానిక సమస్యలు, రోడ్లు, సమస్యలపై సిపిఎం ప్రజాప్రతినిధులు, నాయకులు వినతి పత్రం అందజేశారు. పాఠశాల భవనాల మరమ్మతుల గురించి వివరించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిస్కారమయ్యేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, సర్పంచ్‌లు నాగమణి, వెంకమ్మ, శంకర్, ఎంపీటీసీలు అమ్మాజీ, జయసుధ, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గులతో మరుపు మాయం"

## సాంప్రదాయ కళలకు పునరుజ్జీవం - డా.హిప్నో పద్మా కమలాకర్





**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** ముగ్గులతో మహిళల్లో మరుపు మాయమని ప్రోగ్రెసివ్ సైకాల జిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్,నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ గోశాల దగ్గర మోతీలాల్ నెహ్రూ నగర్ లో బుధవారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. జడ్జిలుగా సింగర్ శోభారాణి, జి.కృష్ణ వేణి, జ్యోతి రాజా వ్యవహరించారు. గెలుపొందిన శిరిష,రోజా, భార్గవి, దివ్య, మనిషా లకు సింగర్ శోభారాణి, జి.కృష్ణ వేణి, రమణి,జ్యోతి రాజా, అంగన్వాడి టిచర్ కవిత, విజయ, స్వప్న ,డా హిప్నో పద్మా కమలాకర్ బహుమతులు ప్రధానం చేసారు.ఆమె మాట్లాడుతూ సాంప్రదాయ కళల పునరుజ్జీవనానికి ఈ కార్యక్రమం పెట్టామన్నారు.ముగ్గులు భారతీయ సంప్రదాయానికి ప్రతీకని తెలిపారు. ఇది ఆనందం, శాంతి, సృజనాత్మకతను చాటి చెబుతుందన్నారు. ముగ్గు, భారతీయ సంప్రదాయ కళల్లో ఒక ప్రధాన భాగమైనదన్నారు.మహిళలు కలిసి తమ ఆలోచనలను పంచుకోవడానికి ఈ వేదిక అన్నారు. జి.కృష్ణ వేణి మాట్లాడుతూ ఇది మహిళల చురుకుదనానికి, క్రియాత్మకతకు, సామాజిక ఆర్థిక భాగస్వామ్యానికి ప్రేరణను అందిస్తుందన్నారు. సింగర్ శోభారాణి మాట్లాడుతూ ముగ్గు వివిధ రకాల డిజైన్ల ద్వారా మహిళలు తమ సృజనాత్మకతను వ్యక్తం చేయగలుగు తారన్నారు. ఇది వారి కల్పనా శక్తిని,పట్టుదలని ప్రతిబింబిస్తుందని చెప్పారు. జ్యోతి రాజా మాట్లాడుతూ ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మానసిక ఒత్తిడిని తగ్గించే సామాజిక సంబంధాలను బలోపేతం చేసే శక్తిని కలిగి ఉంటుందని తెలిపారు.

రంగు పొడులతో ముగ్గులు వేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ముగ్గు తయారీ అలంకరణలో మహిళలు అత్యంత నైపుణ్యం కలిగిన వారుగా ఉంటారన్నారు.

కుటుంబంలో, సమాజంలో చైతన్యాన్ని తీసుకొచ్చే ఒక ఆధారంగా ఉంటుందని తెలిపారు.



# పట్టణాభివృద్ధి పాలకులకు పట్టదా?

**సాలూరురూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సాలూరు పట్టణాభివృద్ధి పాలకులకు పట్టడం లేదా? అని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎన్.వై.నాయుడు నిలదీశారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాల క్రితం ఏర్పడిన సాలూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. పాలకులు మారుతున్నా, ప్రయోజనం ఏమీ లేదని చెప్పారు. గతంలో పాలకవర్గాన్ని వైసిపి నాయకుల చేతిలో పెడితే వారు కనీసం పట్టించుకోలేదన్నారు. దీంతో గత సాధారణ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని భారీ మెజార్టీతో పట్టణ ప్రజలు గెలిపించారని, కానీ నేటికీ కనీస మౌలిక వసతులు కల్పించడానికి ముందుకు రావడం లేదని, ఇది పట్టణ ప్రజల దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణ అభివృద్ధి విషయంలో మున్సిపల్ పాలకవర్గం, అధికార పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయకపోవడం వల్ల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన రైతు బజారును నేటికీ ప్రారంభించక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. ప్రజాధనంతో నిర్మించిన టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. జగనన్న కాలనీలో స్థలాలు ఖాళీగా ఉన్నాయని, కట్టుకున్న వారికి కూడా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేదని చెప్పారు.

పట్టణంలో అనేక వార్డుల్లో రోడ్లు లేవని తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ లైబ్రరీ, ప్రభుత్వ ఐటిఐలు ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో ఉన్నాయని గుర్తుచేశారు. పై సమస్యలు పరిష్కారం కోసం వెంటనే మున్సిపల్ పాలకవర్గం, మంత్రి కృషి చేయాలని, లేకుంటే ప్రజలను కలుపుకొని ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

సినీ వాయిస్ CINEMA



## అప్పుడు 'దాన వీర శూర కర్ణ'.. ఇప్పుడు 'పుష్ప 2'..!

భారతీయ సినీ చరిత్రలోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా "పుష్ప 2: ది రూల్" చరిత్ర సృష్టించింది. 'బాహుబలి 2' వసూళ్లను అధిగమించి నెంబర్ వన్ ఇండియన్ ఫిల్మ్‌గా నిలిచింది. ఇక 'పుష్ప 2' మరో సంచలనానికి సిద్ధమవుతోంది. జనవరి 11 నుంచి మరో 20 నిమిషాల ఫుటేజ్ తో రీలోడెడ్ వెర్షన్ ను థియేటర్లలోకి తీసుకు రాబోతున్నట్లు మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేశారు. దీంతో తెలుగులో రెండో లాంగెస్ట్ మూవీగా 'పుష్ప 2' అవతరించబోతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్‌ల కలయికలో 'పుష్ప-2: ది రూల్' సినిమా తెరకెక్కింది. 3 గంటల 20 నిమిషాల రన్ టైంతో డిసెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఆ సమయంలో నిడివి చాలా ఎక్కువైందనే కామెంట్లు కూడా వచ్చాయి. ఒక మాస్ మసాలా కమర్షియల్ సినిమా అన్ని గంటలు ఆడియన్స్‌ను థియేటర్లో కూర్చోబెడుతుందా? అనే సందేహాలు వ్యక్తం చేశారు. అయితే పుష్పరాజ్ అందరి అనుమానాలను పటాపంచలు చేసాడు. అయితే ఇప్పుడు 'పుష్ప 2'కి అదనంగా మరో 20 నిమిషాలు యాడ్ చేయడం వల్ల, 3 గంటల 40 నిమిషాల పెద్ద సినిమా కాబోతోంది. 'పుష్ప 1' నిడివి కూడా 1 నిమిషం తక్కువ 3 గంటలు వచ్చింది. నిజానికి తెలుగు ప్రేక్షకులకు పెద్ద నిడివి ఉన్న సినిమాలు కొత్తేమీ కాదు. 1977లో సీనియర్ ఎన్టీఆర్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన 'దాన వీర శూర కర్ణ' సినిమా రన్ టైమ్ దాదాపు 3 గంటల 46 నిమిషాలు వుంది. ఇప్పటి వరకూ ఇదే అత్యంత పొడవైన తెలుగు సినిమా. ఇప్పుడు "పుష్ప 2: ది రూల్" 3 గంటల 40 నిమిషాలతో రెండవ పొడవైన తెలుగు చిత్రంగా నిలుస్తోంది. ఈ లిస్టులో 'లవకుశ' (3 గంటల 28 నిమిషాలు), 'పాండవ వనవాసం' (3 గంటల 18 నిమిషాలు), 'పాతాళ భైరవి' (3 గంటల 15 నిమిషాలు), 'అల్లూరి సీతారామరాజు' (3 గంటల 7 నిమిషాలు).

## రాయ్‌లక్ష్మి ఆధునికత



రాయ్ లక్ష్మి స్టైల్ డైరీ చక్కదనం మరియు ఆధునికత యొక్క మిశ్రమాన్ని ప్రదర్శిస్తుంది. ఆమె పంచుకునే ప్రతి లుక్ చాలా మంది ఫ్యాషన్ ప్రియులను ప్రేరేపిస్తుంది. రాయ్ లక్ష్మి మే 5, 1989న భారతదేశంలోని బెంగళూరులో జన్మించారు. ఆమె ఒక భారతీయ సినీ నటి మరియు మోడల్. ఆమె ఎక్కువగా దక్షిణ భారత చిత్రాలలో పని చేస్తుంది. ఆమె తమిళ చిత్రాలలో నటించిన తర్వాత ఆమె కెరీర్ ఊపందుకుంది. 2008లో ధామ్ ధూమ్ చిత్రంలో తన నటనతో రాయ్ దృష్టిని ఆకర్షించింది. ఆమె న్యాయవాదిగా నటించింది మరియు ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు నామినేషన్‌ను పొందింది. ఆమె పురోగతి తర్వాత, రాయ్ వివిధ మలయాళ చిత్రాలలో నటించింది. నేడు, ఆమెను మాలీవుడ్ తిరుగులేని రాణిగా పరిగణిస్తారు. ఆమె విజయవంతమైన చిత్రాలలో ఇరుంబు కొట్టై మురట్టు సింగం, కాంచన, మంగథ మరియు అరణ్మనై ఉన్నాయి. ఈ చిత్రాలన్నీ పరిశ్రమలో ఆమె హోదాను పదిలం చేసుకోవడానికి సహాయపడ్డాయి. రాయ్ లక్ష్మి కేవలం నటి మాత్రమే కాదు. ఆమె ఫ్యాషన్ ఐకాన్ కూడా. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఆమె శైలిని ప్రదర్శించే శక్తివంతమైన చిత్రాలతో నిండి ఉంది. ఆమె ఇటీవలి పోస్ట్‌లలో ఒకటి ఆమె పూల రెండు ముక్కల దుస్తులలో కనిపిస్తుంది. ఆమె స్టైలిష్ యాక్సెసరీలు మరియు చిక్ సన్ గ్లాసెస్ తో లుక్ ని పూర్తి చేసింది. ఈ చిత్రం యొక్క శీర్షిక "మనం ఒకే ఆకాశం కింద విభిన్న కథలతో ఉన్నాము" అని చెబుతూ కనెక్షన్ యొక్క భావాన్ని తెలియజేస్తుంది. ఈ ఆకర్షణీయమైన చిత్రాలు ఆమె పూల దుస్తుల రాణి అని నిరూపించాయి.

## రాజుగారికి మాత్రమే శంకర్ యాక్సెస్ !



శంకర్ ఓ ప్రాజెక్ట్ టేకప్ చేసాడంటే? అందులో ఎలాంటి మార్పులుండవు. పక్కా ప్లానింగ్ తో బరిలోకి దిగుతారు. ముఖ్యంగా స్క్రిప్ట్ విషయంలో ఓ క్లారిటీతో సెట్స్ కి వెళ్తారు. సెట్స్ కి వెళ్లిన తర్వాత మార్పుడాలు...మధ్యలో సీన్స్ రాయించడాలు వంటివి ఉండవు. అందులో ఇంకెవ్వరు ఇన్వాల్వ్ అవ్వడానికి కూడా ఛాన్స్ ఉండదు. హీరోలు, నిర్మాతలు, రచయితలు ఇలా అంతా శంకర్ చెప్పినట్లు చేయాల్సిందే తప్ప శంకర్‌కి ఎవరూ సలహాలు ఇచ్చే సీన్ ఉండదు. ఇప్పటి వరకూ శంకర్ అలాగే సినిమాలు చేసుకుంటూ వచ్చారు. వాటిలో కొన్ని మంచి విజయం సాధిస్తే కొన్ని వైఫల్యం అయ్యాయి. ఫ్లాప్ సినిమాలు వచ్చాయని శంకర్ ఇమేజ్ ఎక్కడా తగ్గలేదు. శంకర్‌తో ఏ హీరో సినిమా చేసినా ఓ గొప్ప గౌరవంగా భావిస్తారు. ప్రస్తుతం రామ్ చరణ్ తో 'గేమ్ ఛేంజర్' తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని దిల్ రాజు నిర్మిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం శంకర్ రాజుగారికి స్టోరీ చెప్పారు. అప్పుడేం చెప్పారు సినిమా ప్రారంభమైన తర్వాత కూడా అదే తీసినట్లు రాజుగారు రివీల్ చేసారు. ఈ విషయంలో తానెప్పుడు ఫాలోఅప్‌లో ఉండేవాడినన్నారు. అదేంటి? శంకర్‌ని ఫాలో చేయడం ఏంటి? ఆయన ఎవర్నీ ఇన్వాల్వ్ చేయరు కదా? అనుకుంటున్నారు. అదే మరి రాజుగారు అంటే. స్టోరీ విషయంలో శంకర్ రాజుగారు చెప్పింది చెప్పినట్లే తీసారుట.

క్రీడా వాయిస్

### ఛాంపియన్స్ ట్రోఫీకి

## టీమ్ ఇండియా స్టార్ పేసర్ దూరం !



ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ దగ్గర పడుతున్న నేపథ్యంలో టీమ్ ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెన్నునొప్పి కారణంగా బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌కు దూరంగా ఉన్న పేసర్ బుమ్రా ఈ మెగా టోర్నీలోని కొన్ని మ్యాచ్ లకు దూరం కానున్నట్లు సమాచారం అందింది. భారత స్పీడ్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయపడిన సంగతి తెలిసిందే. బోర్డర్ గావస్కర్ సిరీస్, సిడ్నీ టెస్టులో అతడు వెన్ను నొప్పితో బాధపడ్డాడు. అయినప్పటికీ ఈ సిరీస్‌లో 32 వికెట్లు తీసిన ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. అయితే వర్క్‌లోడ్ పెరగడం వల్ల ఒత్తిడికి గురైన బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ మెడికల్ బృందం భావించింది. ఈ క్రమంలోనే ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యే ఛాంపియన్స్ ట్రోఫీకి, అతడు అందుబాటులో ఉండే రీతిలో తీర్చిదిద్దాలని బీసీసీఐ అతడికి రెస్ట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో సొంతగడ్డపై జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు అతడు దూరంగా ఉండనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఇంగ్లాండ్ తో సిరీస్ లకు మాత్రమే కాకుండా ఛాంపియన్స్ ట్రోఫీలోని గ్రూప్ స్టేజ్ మ్యాచ్ లకు కూడా అతడు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిసింది. గాయం తీవ్రత ఎక్కువైతే ఈ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకు మిస్ అయ్యే ఛాన్స్ ఉందని సమాచారం అందింది. టీమ్ ఇండియా నాకౌట్ స్టేజ్ కు చేరుకుంటే మాత్రం అతడు అందుబాటులోకి వస్తాడట. ఒకవేళ ఇదే కనుక నిజమైతే భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బే. ఎందుకంటే గ్రూప్ స్టేజ్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ తో తలపడాల్సి ఉంటుంది. బుమ్రా గాయంతో మ్యాచ్‌లకు దూరం కావడం ఇదేం తొలిసారి కాదు. ఇప్పుడు బుమ్రాను జాగ్రత్తగా చూసుకోవడం బీసీసీఐకి పెద్ద సవాల్‌గా మారింది. మరోవైపు బుమ్రా త్వరగా పూర్తి ఫిట్ నెస్ సాధించి కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## ప్రభంజనం సృష్టించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ జిల్లా ఘనత మరోసారి చాటుకుంది. రాష్ట్రస్థాయిలో విజ్ఞాన ప్రభంజనాన్ని సృష్టించింది. విజయవాడలోని మురళి రిసార్ట్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విజయ పతాకాన్ని ఎగుర వేసింది. మొత్తం 35 ప్రాజెక్టులలో నాలుగు ప్రాజెక్టులు కోనసీమ జిల్లాకు చెందినవిగా నిలవడం గర్వకారణంగా నిలిచింది.

**గెలుపొందిన ప్రాజెక్టులు:**

"వ్యక్తిగత విభాగం"

1).డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ పాఠశాల, (గోడి) మ్యాజిక్ అంబ్రెల్లా 2).జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, (ఉబలంక) రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం 3) సామూహిక విభాగం: జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, (వన్నె చింతలపూడి) మల్టీపర్పస్ టూల్ మిషన్ 4) ఉపాధ్యాయ విభాగం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, (తొండవరం) ఉపాధ్యాయుడు రూపొందించిన వేస్ట్ టు వెల్త్ ప్రాజెక్ట్ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు(ఐ ఎ ఎస్), డైరెక్టర్ ఎమ్. వెంకట కృష్ణారెడ్డి, స్టేట్ నోడల్ సైన్సు కోఆర్డినేటర్ శ్రీమతి నాగమణి చేతుల మీదుగా వీరు బహుమతులను అందుకున్నారు.

**విశేషాలు**

కోనసీమ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీకి నిలిచిన 6 ప్రాజెక్టుల్లో 4 ప్రాజెక్టులు విజయాన్ని సాధించి కోనసీమ జిల్లా ప్రతిభను చూపాయి. 85% స్ట్రైకింగ్ రేటుతో అత్యధిక ప్రాజెక్టులు



గెలుచుకున్న ఏకైక జిల్లాగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవతరించింది. ఇంతకుముందు ఉమ్మడి జిల్లాకు కూడా సాధ్యం కాని విజయాన్ని సాధించడం ప్రత్యేకత. ఈ ఘనత వెనుక డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ గిరజాల వీ ఎస్ సుబ్రహ్మణ్యం అందించిన సమన్వయం ముఖ్యమైన పాత్ర పోషించింది. ఆయనకు జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కోనసీమ జిల్లా విజ్ఞాన జట్టు సాధించిన ఈ అత్యుత్తమ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా విజ్ఞాన ప్రదర్శనలో సాధించిన అసాధారణ విజయానికి సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ అర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి షేఖ్ సలీమ్ భాషా ప్రత్యేకంగా అభినందించారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు..

### - ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు - టౌన్ ఎస్సై హరికోట శాస్త్రి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆటోడ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ మండపేట టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి పేర్కొన్నారు. మండపేట ట్రావెలర్స్ బంగళా వద్ద బుధవారం ఆటో డ్రైవర్‌లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సీజన్‌లో ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. రద్దీ ఎక్కువగా వుండే సమయంలో రోడ్ కు అడ్డంగా పార్కింగ్ చేయకూడదన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే వారిపై తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పరిమితికి మంచి ప్రయాణికులను ఎక్కించుకోవడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com